








అధినేతతో ఎమ్మెల్యేలు

మంగళగిరి సీకే కన్వెన్షన్ హాలులో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో పాల్గొన్న గుంటూరు, పల్నాడు,బాపట్ల జిల్లా ఎమ్మెల్యేలు, మంత్రులు లోకేశ్, మనోహర్, అనగాని సత్యప్రసాద్

సోలార్.. బేజార్

● కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన పీఎం సూర్య ఘర్ స్కీమ్ ద్వారా ఒకరు సోలార్ ప్లాంటు పెట్టించుకు న్నారు. మూడు మెగావాట్ల ప్లాంటుకు రూ.78వేల సబ్సిడీ వస్తుందడంతో రూ.2లక్షలు బ్యాంకు లోను తీసుకుని మరీ ప్లాంటు పెట్టించుకున్నాడు. స్కీము ప్రకారం ప్లాంటు పూర్తైన 30 రోజుల్లో సబ్సిడీ నగదు అకౌంట్లో జమవ్వాలి. కానీ సదరు వినియోగదారుడికి మూడు నెలలైనా సబ్సిడీ రాలేదు. ఇలా ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. అనేకమంది సబ్సిడీ డబ్బులు రాక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

● సోలార్ ప్లాంటు పెట్టించుకున్న తరువాత గతం కంటే ఎక్కువ కరెంటు బిల్లు రావడంతో మరొకరు షాక్ కు గుర య్యారు. సోలార్ ప్లాంటు పెట్టక ముందు నెల సరి కరెంటు బిల్లు సగటున రూ.700 వచ్చేది. రూ.2 లక్షలు పెట్టి పీఎం సూర్యఘర్ కింద సోలార్ ప్లాంటు పెట్టుకున్నారు. ప్రతి నెలా 400 యూనిట్లు కరెంటు తయారవడంతో 200 యూనిట్లు వాడుకు ని, 200 యూనిట్లు డిస్కమ్‌కు ఎగుమతి చేస్తున్నారు. అయినా సరే కరెంటు బిల్లు మాత్రం కట్టాల్సివ స్తోంది. ఒక నెల రూ.200 కరెంటు బిల్లు రాగా, రెండో నెల ఏకంగా రూ.731 బిల్లు వచ్చింది. దీంతో షాక్‌కు గురవ డం వినియోగదారుడి వంతైంది.

◆ క్షేత్రస్థాయిలో విఫలమవుతున్న పీఎం సూర్యఘర్ పథకం
◆ సబ్సిడీలు రాక నానా అగచాట్లు పడుతున్న వినియోగదారులు
◆ కేంద్రం భారీ సబ్సిడీ ప్రకటించడంతో సామాన్యుల్లో ఆసక్తి
◆ అప్పు చేసి మరీ సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకున్న వైనం
◆ సబ్సిడీ రాకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్న పరిస్థితి

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్ర జ్యోతి): కేం ద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ఆచరణలో అప్రతిష్ఠ పాలవుతోంది. కేంద్రప్రభుత్వం భారీ గా సబ్సిడీ ప్రకటించడంతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వచ్చిన లబ్ధిదారులు అనేకమంది సబ్సిడీ రాక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభు త్వం చెప్పిన మాట నమ్మి తాము మోస పోయామంటూ గగ్గోలు పెడుతున్నారు. దీనికితోడు మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు ప్రతినెలా కరెంటుబిల్లు కూడా చెల్లించాల్సి రావ డంతో అగ్గిమీద గుగ్గిల మైపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం తమను ఘోరంగా వంచించిందని ఆ గ్రహం చెందు తున్నారు.

● **వేల సంఖ్యలో సోలార్ ప్లాంట్లు**

కేంద్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్‌ను ప్రోత్స హించేందుకు పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రవే శపెట్టింది. ఒక కి లోవాట్ ప్లాంటుకు రూ. 30 వేలు, రెండు కిలోవాట్లకైతే రూ.60వేలు, మూడు కిలోవాట్లకైతే రూ.78వేలు చొప్పు న భారీ న బ్సిడీలు ప్రకటించింది. కోటి ఇళ్లపై ప్లాంట్లు ఏర్పాటు చేయా లని లక్ష్యంగా పెట్టుకుని భారీగా ప్రచారం చేసిం ది. దీంతో చాలా మంది సోలార్ ప్లాంట్లు ఏర్పా టు చేసుకునేందుకు ముందుకు వచ్చారు. అందు తున్న లెక్కల ప్రకారం జూన్ ఐదో తేదీ నాటికి గుంటూరు జిల్లాలో 917 మంది, బాపట్ల జిల్లాలో 466 మంది, పల్నాడు జిల్లాలో 394మంది ఈ స్కీము కింద సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకు న్నారు. కాగా వీరిలో చాలా మందికి ఈరోజు వరకూ సబ్సిడీ మాత్రం దక్కలేదు.

● **అప్పు చేసి తెచ్చుకున్న తిప్పలు**

గత ప్రభుత్వం 8 సార్లు కరెంటు బిల్లులు పెంచి మోత మోగిస్తుండడంతో సోలార్ పెట్టుకుంటే కరెంటు బిల్లు చెల్లించే బాధ లేదన్న ఆశ, సబ్సిడీ భారీ మొత్తంలో వుండడంతో వేల సంఖ్యలో సామాన్యులు సోలార్ ప్లాంట్ల వైపు మొగ్గు చూపారు. కొద్దో గొప్ప అవకాశం వున్న ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్నారు. సగటున ఒక్కొకరు రూ. 2 లక్షలు ఖర్చు చేసి ప్లాంటు పెట్టుకున్నారు. బ్యాంకుల నుంచి రూ.లక్షా 80వేలు లోను తీసుకు న్నారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తే లక్ష రూపాయల లోనే కాబట్టి చెల్లించు కోవచ్చని భావించారు. కానీ వాస్తవ పరిస్థితి చాలా దారుణంగా వుంది. ప్లాంటు పూర్తై సబ్సిడీకి దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సబ్సిడీ ఇస్తానన్న కేంద్రం 100 రోజులు అవుతున్నా సబ్సిడీ ఇవ్వలేదు.

300 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రమోట్ చేస్తోంది. కానీ వాస్తవంలో పరిస్థితులు వేరుగా వుంది. రూ. 2 లక్షలు పెట్టి ప్లాంటు పెట్టించుకున్నా కరెంటు బిల్లుల వాత మాత్రం వినియోగదారులకు తప్పడం లేదు. సోలార్ ప్లాంటు ద్వారా కరెంటు తయారు చేసుకుని, అదనపు కరెంటు డిస్కమ్‌కు ఎగుమతి చేసినా ప్రతి నెలా కరెంటు బిల్లు రావడంతో లబ్ధిదారులు షాక్‌కు గురవుతున్నారు. ప్రతి నెలా రూ. 200 నుంచి 300 వరకూ బిల్లులు వస్తున్నాయి. ఇంత ఖర్చు చేసినా గత వైసీపీ ప్రభుత్వం వేసిన అదనపు చార్జీల మోత మాత్రం తప్పలేదు. స్థిర చార్జీలు, కన్స్యూమర్ చార్జీలు, ట్రూఅప్ చార్జీలు, సర్దుబాటు చార్జీల పేరుతో రెండు, మూడు వందలు బిల్లులు వస్తుంటే వినియోగదారులు ఘొల్లు మంటు న్నారు. చాలా చోట్ల అధికారుల నిర్వాకంతో గతంలో కంటే కరెంటు బిల్లులు అదనంగా రావ డంతో హతాసుల వుతున్నారు. దీనిపై ఎవరికి చెప్పుకోవాలో తెలియక అల్లాడిపోతున్నారు.



మూణ్ణాళ్లకే.. మూలకు..

◆ నీరుగారిపోతున్న శుద్ధజలం పంపిణీ
◆ కళాశాలల్లో నిరుపయోగంగా వాటర్‌ప్లాంట్లు
◆ రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసినా శిథిలావస్థకు..
◆ మరమ్మతులపై చేతులెత్తేసిన ఏజన్సీ నిర్వాహకులు



గుంటూరులోని ప్రభుత్వ బాలికల వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌ప్లాంట్

గుంటూరు(విద్య), సెప్టెంబరు 18: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు శుద్ధజలం పంపిణీ మూణ్ణాళ్ల ముచ్చటగా మారింది. రూ.లక్షల వెచ్చించి ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు నిర్వహణా లోపం, మరమ్మతులతో మూలకు చేరాయి. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఆర్భాటంగా ఏర్పా టు చేసిన వాటర్ ప్లాంట్లు శిథిలావస్థకు చేరాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశా లలు 22 వరకు ఉండగా గత ప్రభుత్వం నాడు నేడు పథకంలో ఒక్కో కళాశాలకు రెండు చొప్పు న వాటర్ ప్లాంట్లను మంజూరు చేసింది. ఒక్కో ప్లాంట్ కోసం రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షలు వరకు వెచ్చించింది. ప్లాంట్స్‌ను కొనుగోలు చేసి వాటి ఇన్‌స్టలేషన్, నిర్వహణ, మరమ్మతుల కోసం కొన్ని ఏజన్సీలను ప్రభుత్వం ఎంపిక చేసింది. అయితే ఏజన్సీ నిర్వాహకులు ఉమ్మడి జిల్లా పరిధిలోని 22 జూనియర్ కళాశాలల్లో వాటర్ ప్లాంట్లను ఇన్‌స్టాల్ చేశారు. రోజుకు సగ టున 3 వేల నుంచి 5 వేల లీటర్ల సామర్థ్యంతో శుద్ధజలం విద్యార్థులకు అందేలా వీటిని ఏర్పాటు చేశారు. అయితే కొన్ని చోట్ల సాంకేతిక కారణా లతో అవి పనిచేయడం లేదు. మరికొన్ని దగ్గర్ల మరమ్మతులతో మూలకు చేరాయి. దాదాపు పది కళాశాలల్లో వాట ర్ ప్లాంట్లు సాంకేతిక సమస్య లతో పనిచేయడం లేదు. కొన్నిచోట్ల ఫిల్టర్స్‌ను సకాలంలో మార్చడం లేదు. దీంతో తాగడానికి అనుకూలంగా నీరు లేదని విద్యార్థులు వాపోతు న్నారు. గుంటూరులోని ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల, ప్రభుత్వ వృత్తి విద్యాకళాశాలలో నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేయ గా వృత్తి విద్యా కళాశాలలో ఒక ప్లాంట్ ఇప్పటికే మూలన పడింది. జూనియర్ కళాశాలలో ప్లాంట్ తరచూ మరమ్మతులకు గురవుతున్నట్లు ఫిర్యాదులు ఉ న్నాయి. నిర్వహణ ఏజన్సీలకు ప్రిన్సిపాల్స్ ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. మరమ్మతుల కోసం ఎన్నిసార్లు ఏజన్సీలను సం ప్రదించినా ఇదుగో అదిగో అంటూ కాలం గడుపు తున్నారని చెబుతున్నారు. ఈ విషయాన్ని కొం దరు ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది.

ఏజెన్సీలను అదుపులో పెట్టేదెవరు..

వాటర్ ప్లాంట్ల నిర్వహణ ఏజెన్సీల తీరు ఇష్టా రాజ్యంగా ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి చేసుకున్న ఒప్పందం ప్రకారం వారు నిర్వహణ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించడం లేదు. వాటర్ ప్లాంట్‌కు చెల్లించే మొత్తంలోనే నిర్వహణకు ప్రభుత్వం నగదు చెల్లించినట్లు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ చెబుతున్నారు. అయితే ఏజెన్సీ మాత్రం నిర్వహ ణ గురించి పట్టించుకోవడం లేదు. సిబ్బంది లే మి, లోపించిన సాంకేతిక నైపుణ్యం, స్పేర్‌పార్ట్స్ కొరత తదితర కారణాలతో నెలల తరబడి ప్లాంట్స్ మరమ్మతులకు నోచుకోవ డం లేదు. ఫలితంగా విద్యార్థులకు శుద్ధజలం అందించాల న్న లక్ష్యం నీరుగారుతోందని ప్రిన్సిపాల్స్ ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.

గ్రీన్‌గ్రేస్ అక్రమాలపై కదలిక

● అపార్ట్‌మెంట్ల ప్రాంగణంలో అధికారుల తనిఖీలు
● ఆంధ్రజ్యోతి కథనాలపై స్పందన.. విచారణకు ఆదేశించిన కమిషనర్



గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్లో తనిఖీలు చేపడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 18: అధికారం మాది.. అనుమతులు అవసరం లేదు.. అడిగేదెవరు.. అడ్డుకునేందుకు ఏ అధికారులు సాహసిస్తారు.. అన్నట్లుగా గుంటూరు నగర నడిబొడ్డున గ్రీన్‌గ్రేస్ పేరుతో చేపట్టిన బహుళ అంతస్తుల సముదాయంపై ఎట్టకేలకు అధికారుల్లో కదలిక వచ్చింది. గత వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలే బిల్డర్లుగా మారి చేపట్టిన బహుళ అంతస్తుల సముదాయంపై అధికారులు కన్నెత్తి చూడ లేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఏ శాఖాధి కారులు కూడా పట్టించుకోలేదు. గ్రీన్‌గ్రేస్ అక్రమాలను ఇటీవల పొన్నూరు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ బహిరంగ పరిచినా అధికా రుల్లో చలనం లేదు. ఈ పరిస్థితుల్లో బుధవారం ఆంధ్రజ్యోతిలో 'అక్రమాలు.. బహుళం' అనే శీర్షిక ప్రచురిత మైన కథనంతో నగర పాలక సంస్థ అధి కారులు కదిలారు. తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదిక అం దజేయాలని అధికారు లను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశిం చారు. దీంతో గ్రీన్‌గ్రేస్ అపా ర్ట్‌మెంట్ ప్రాంగణంలో బుధవారం అధికారులు తనిఖీలు చేపట్టారు. సీపీ రాజశేఖర్, డీసీపీ మహపాత్ర, ఏసీపీ మురళి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రిజ్వానా తదితరులు నిర్మాణాలను పరిశీలించారు. సంబంధిత డెవలపర్‌తో మాట్లాడి వివిధ పత్రాలను తీసుకున్నారు. లేబర్ సెస్‌కు సంబంధించి కార్మిక శాఖ ఉన్నతాధికారులు కూడా రంగంలోకి దిగనున్నట్లు తెలిసింది.



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డిప్యూటీ మేయర్ సజీల, టీడీపీ కార్పొరేటర్లు, కనపర్తి శ్రీనివాసరావు

అంబటి మురళి అక్రమాలపై విచారణ జరపాలి

నగర నడిబొడ్డున మాజీ మంత్రి అంబటి రాంబాబు సోదరుడు, వైసీపీ నాయకుడైన అంబటి మురళి చేపడుతున్న గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్లపై విచారణ జరపాలని టీడీపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. బుధవారం కమిషనర్ పులి శ్రీనివాసులును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ షేక్ సజీల, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడుతున్న అంబటి సోదరులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బిల్డర్ల ముసుగులో కొనుగోలుదారులను వారు మోసం చేస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా అడ్డగోలుగా నిర్మాణాలు చేపట్టి, ప్లాట్లు అమ్మడం తగదన్నారు. కొనుగోలుదారుల తరపున ఆందోళన చేపడతామని, వారందరికీ తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే, జీఎంసీ, ఫైర్, కార్మిక శాఖతో పాటు ఇతర శాఖలకు సంబంధించిన అనుమతులు లేకుండా ఏవిధంగా 15 ఫ్లోర్ల నిర్మాణం చేపడతారని ప్రశ్నించారు. జీఎంసీ అధికారులు వైసీపీ నాయకులతో కుమ్మక్కు అవడంతోనే అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాంప్రసాద్, కొమ్మినేని కోటేశ్వరరావు, ఎల్లావుల అశోక్‌యాదవ్, నూకవరపు బాలాజీ, ముప్పవరపు భారతి, పోతురాజు సమత, మనం పద్మశ్రీ, బొడ్డుపల్లి స్మితా పద్మజ తదితరులు పాల్గొన్నారు.

తెల్ల..బంగారమే

● పత్తికి పెరుగుతున్న గిరాకీ
● క్వింటాల్ రూ.7020కి కొనుగోలు
● కొత్త పంట వస్తే రూ.8 వేలు పలికే అవకాశం
● పొరుగు రాష్ట్రాల్లో దెబ్బ తిన్న పత్తి.. ఇక్కడి రైతులకు లాభం

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18: తెల్ల బంగారం.. రెండేళ్లుగా రైతులను నష్టపరిచింది. అననుకూల వాతావ రణం.. దిగజారిపోయిన ధరలతో సాగుదారులు నష్టాల్లో మునిగిపోయారు. పత్తి సాగు చేసే రైతుల పాలిట విపత్తు గా మారింది. ఈ క్రమంలో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ఏడు కొన్ని ప్రాంతాల్లో కొందరు రైతులు పత్తినే తిరిగి సాగు చేశారు. దిగాలుగా పత్తి సాగు చేపట్టిన రైతుల్లో తీత ప్రారంభమవుతున్న తరుణంలో ఆనందం వెల్లివెరుస్తోంది. మార్కెట్‌లో పత్తికి డిమాండ్ పెరగడంతో ధర అమాంతం పెరిగిపోయింది. దీంతో రెండేళ్లుగా నష్టాలను చవిచూసిన పత్తి రైతులు పెరుగుతోన్న ధరలపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇంట తెల్ల బంగారం సిరులు కురిపిస్తోందని సాగుదారులు సంబర పడుతున్నారు. పొలంలో ఉన్న పత్తికి గిరాకీ ఏర్పడింది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ ఏడాది తెల్లబంగారం ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో పాత పత్తి క్వింటాల్ ధర రూ.7020 వరకు కొనుగోలు చేస్తున్నారు. కేంద్రం కూడా ఈ ఏడాది పత్తి క్వింటాల్‌కి రూ.7521 మద్దతు ధరగా ప్రకటించింది. సీసీఐ కేంద్రాలు తెరిచేందుకు కూడా ఏర్పాట్లు చేస్తోంది. అయితే మార్కెట్‌లో అంతకుమించి ధర ఉండటంతో ఈ ఏడాది సీసీఐ కేంద్రాలతో పెద్దగా పని ఉండకపోవచ్చని వ్యాపారులు అంటున్నారు. కొత్త పత్తి మార్కెట్‌లోకి వస్తే ప్రారంభ విలువ రూ.7500 వరకు వెచ్చించి కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. చాలాచోట్ల పంట బాగా దెబ్బతిన్నందున క్వింటాల్ రూ.8 వేలు వరకు ఆరంభంలోనే పలికే అవకాశం ఉండవచ్చని అంచనా. ప్రకాశం జిల్లాలో ఇప్పుడిప్పుడే పంట వస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరు వ్యాపారులు మార్కాపురం ప్రాంతానికి వెళ్లి కొనుగోలు చేపట్టారు. అక్కడ ముదురు పత్తి అమ్మకాలు జరుగుతున్నాయి.

అక్కడ నష్టం.. ఇక్కడ లాభం

గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు ఎక్కువగా కురవడం వల్ల పత్తి పంట దెబ్బతినింది. ఆగస్టు, సెప్టెంబరులో కురిసిన వర్షాలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పత్తికి కొంత నష్టం వాటిల్లింది. ముందు వేసిన పంట గూడ రాలిపోయింది. వరద తర్వాత పంట తిప్పుకోవడంతో దిగుబడిపై ఆశలు చిగురిస్తున్నాయి. ఈ ఏడాది పల్నాడులో ఆశించిన స్థాయిలో పత్తి సాగు చేశారు. సుమారు 2,67,890 ఎకరాల్లో పంట సాగు చేసినట్లు సమాచారం. గత ఏడాది కూడా ఇక్కడ ఎక్కువ విస్తీర్ణంలో పత్తి సాగు చేశారు. అయితే ఆశించిన మేర దిగుబడి, లాభాలు రాలేదు. అయినా ఈ ఏడాది నీటి లభ్యతపై అనుమానంతో రైతులు చివరకు పత్తి వైపే మొగ్గు చూపారు. గుంటూరు జిల్లాలో సాధారణ విస్తీర్ణం కన్నా తక్కువగానే పత్తిని సాగు చేశారు. సుమారు 26 వేల హెక్టార్లలో పత్తి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా 18 వేల హెక్టార్లకే అది పరిమితమైంది.

అక్టోబరులోనే పంట చేతికి..

పల్నాడు జిల్లాలో చాలా చోట్ల పత్తి కాపు, గూడతో కళకళ లాడు తుంది. వర్షాల తాకిడి లేకపోతే సెప్టెంబరు చివరి వారంలోనే పత్తి తీయడం ఆరంభమ య్యేది. గూడ పూర్తిగా రాలిపోవడం వల్ల అక్టోబరు రెండో వారం లో పంట చేతికి వచ్చే అవకాశం ఉంది. గుంటూరు జిల్లాలో కూడా అక్టోబరు చివరకు పత్తి తీతలు ఆరంభం కానున్నాయి. పత్తి వ్యాపారానికి గుంటూరు పెట్టింది పేరు. గుంటూరు వ్యాపారులు పొరుగు జిల్లా ల పంట ఎక్కువగా కొనుగోలుకు ప్ర ణాళికలు సిద్ధం చేస్తున్నారు. తెలంగా ణలో కూడా పత్తి కొనుగోలు చేసి ఇక్కడి జిన్నింగ్ మిల్లులకు తరలిస్తారు. ప్రకాశం, కృష్ణా జిల్లాల నుంచి కూడా ఇక్కడికి పత్తి నిల్వలు వస్తాయి.



మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థులు పెరగాలి

సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు



గుంటూరు(విద్య), సెప్టెంబరు 18: పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్యకు మధ్యాహ్న భోజనం చేసే వారి సంఖ్యకు భారీగా వ్యత్యాసం ఉంటోంది. ఈ విషయ మై క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలి. పాఠశాలలకు హాజరైన వారంతా కూడా మధ్యాహ్న భోజనం చేయాలి.. అని కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. మధ్యాహ్నభోజనం మెనూలో మార్పుల విషయమై చర్చించారు. సమావేశంలో డీఈవో శైలజ, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు, స్కూల్ మేనేజ్‌మెంట్, పేరెంట్ కమిటీ సభ్యులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేసే వారి సంఖ్య తగ్గిపోతుందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజనానికి ఇచ్చే బియ్యం లావుగా ఉంటున్నాయని, సన్న బియ్యం ఇవ్వాలని కోరారు. చింతపండు పులిహోర బదులు లెమన్ రైస్ అడుగుతున్నారని, రాగి జావ తాగడం లేదని దానికి ప్రత్యామ్నాయంగా రాగితో చేసిన చిక్కీలు, లడ్డూలు ఇస్తే బాగుంటుందని సూచించారు. పొంగలి కూడా తినడం లేదని, రోజు మార్చి రోజు ఇచ్చే రాగి జావకు బదులు ఒకరోజు పాలు ఇవ్వాలని, అక్షయ పాత్ర ఫౌండేషన్ అందించే అన్నంలో సాంబారు కలిపి ఇస్తున్నారని, అలా కాకుండా వైట్ రైస్, సాంబారు విడివిడిగా ఇవ్వాలని సూచించారు. ఏజెన్సీ వారు కోడిగుడ్లను ఉడకపెట్టి వాటిపై పెంకు తీసి ఇస్తున్నారని, దానికి పిల్లలు ఇష్టపడటం లేదన్నారు. శనివారం అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఇచ్చే స్వీట్‌ను ప్రసాదంగా భావించి పిల్లలు తినడం లేదన్నారు. చార్జీలు రావడం లేదని, అప్పులు చేయాల్సి వస్తోందని, ప్రతి నెలా సకాలంలో బిల్లులు ఇస్తే అప్పులు బాధ తప్పుతుందని ఏజెన్సీ నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చార్జీలు పెంచేలా ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ని కోరారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ తెలిపారు.

1,04,276 మందిపై ముంపు ప్రభావం

గుంటూరు(ఆంధ్రజ్యోతి): వరద ముంపు వల్ల జిల్లాలోని 11 మండలాల్లోని 25 గ్రామాలు, నాలుగు పట్టణాల్లో, 41 వార్డులలో నష్టం జరిగిందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి రాష్ట్ర రెవెన్యూ(విపత్తుల నిర్వహణ) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియాకు నివే దించారు. వరద ముంపు ప్రాంతాల్లో నష్టాల లెక్కింపు వివరాలపై బుధ వారం తాడేపల్లిలోని ఏపీఎస్‌డీఎంఏ కార్యాలయం నుంచి సిసోడియా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక కలెక్టరేట్ నుంచి సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవతేజ, అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) స్వప్నిల్ పవార్ జగన్నాథ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరద ముంపు వల్ల 1,04,276 మంది ప్రభావితమ య్యారన్నారు. ఏడుగురు చనిపోయారని, వారికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేశామన్నారు. ముంపు వల్ల ఆవులు, గేదెలు 180, గొర్రెలు, మేకలు 12, ఎద్దులు 2, పౌల్ట్రీ 527, కాఫ్‌లు 87 చనిపోయా య న్నారు. వరద నీరు 9,780 ఇళ్లలో చేరిందని, 34 పక్కా, కచ్చా ఇళ్లు పూర్తి గా దెబ్బతిన్నాయన్నారు. పాక్షికంగా 83 పక్కా ఇళ్ళు, 459 ఖచ్చా ఇళ్లు దెబ్బతిన్నాయన్నారు. పూరిళ్లు 340, పశువుల పాకలు 209 దెబ్బతి న్నాయన్నారు.

నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి

● లోకేశ్‌కు తాడేపల్లి వాసుల వినతి

● 32వ రోజు ప్రజాదర్బార్‌లో విన్నపాల వెల్లువ


దివ్యాంగుడి నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న లోకేశ్

తాడేపల్లి, సెప్టెంబరు 18: గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు భారీగా ప్రజలు విచ్చేసి అర్జీలు సమర్పిస్తున్నారు. తాడేపల్లి మండలం కుంచనపల్లి, ప్రాతూరు గ్రామ రైతులు మంత్రి లోకేశ్‌ను కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంచనపల్లి ప్రాతూరు లంక పొలాల రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం అందించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. ఇటీవల సంభవించిన వరదలకు 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి నగర్‌లో తమ ఇళ్లలోకి నీరు చేరి ఇంటిలోని వస్తువులు పాడైపోయాయని ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ హయాంలో వ్యాపారాలు నష్టపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయామని డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తాడేపల్లికి చెందిన ఆర్ సాయికుమారి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీతానగరంలో గత 30 ఏళ్లుగా తన పేరుపై రిజిష్టరు అయిన ఉన్న ఇంటి స్థలాన్ని మేడా వెంకటేశ్వరరావు, అతని సోదరులు ఆక్రమించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విచారించి తగిన న్యాయం చేయాలని విజయవాడకు చెందిన హేమాద్రి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులను రెగ్యులరైజ్ చేయాలని గవర్నమెంట్, కాంట్రాక్ట్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో అధికారులు ఉద్యోగాల నుంచి తొలగించారని చిత్తూరుకు చెందిన 87 మంది హోం గార్డులు విజ్ఞప్తి చేశారు. చీరాల నియోజకవర్గం రామాపురం గ్రామస్తులు లోకేశ్‌ను కలిసి వైసీపీ ప్రభుత్వ హయాంలో 230 మందిపై టీడీపీ సానుభూతిపరులనే నెపంతో అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు.

ఫోర్జరీ ధ్రువ పత్రాలపై ఫిర్యాదు

సత్తెనపల్లి, సెప్టెంబరు 18: పురపాలక సంఘ పరిధిలో తన పేరు, సర్వేయర్ సంతకాలను ఫోర్జరీ చేసి తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ షమ్మి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పట్టణానికి చెందిన గొల్లపల్లి వెంకటరావు తనకు పట్టణంలో పలు సర్వే నంబర్లలో ఖాళీ స్థలం ఉందని, పట్టణ ప్రణాళికా విభాగం నుంచి తప్పుడు ఎండార్స్‌మెంట్ సృష్టించి కృష్ణా జిల్లా మైలవరంలో ఆ స్థలానికి రిజిస్ట్రేషన్ చేయించటంపై ఇటీవల పట్టణ సర్వేయర్ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మళ్లీ పట్టణానికి చెందిన చల్లా శివమ్మకు సర్వే నంబరు 133-3లో ఖాళీ స్థలం ఉన్నట్టు పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఇచ్చినట్టు కొంతమంది తప్పుడు ఎండార్స్‌మెంట్ సృష్టించారు. ఇందులో మున్సిపల్ కమిషనర్, టౌన్ సర్వేయర్ సంతకాలు ఫోర్జరీ చేశారు. చల్లా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పేరుతో కూడా కమిషనర్, సర్వేయర్ ఇచ్చినట్టు తప్పుడు దస్తావేజులు గుర్తించారు. ఈ సమాచారం కమిషనర్ దృష్టికి వెళ్ళటంతో తమ సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు పత్రాలు సృష్టించిన గొల్లపల్లి వెంకటరావు, చల్లా శివమ్మ, చల్లా వెంకటేశ్వర్లులను విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్ షమ్మి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

బాధితులను ఆదుకునేందుకు మేమున్నామంటూ..


చంద్రబాబు నాయుడుకు రూ.35,08,800 డీడీ అందజేస్తున్న బూర్ల రామాంజనేయులు, నియోజకవర్గ నాయకులు

ఎమ్మెల్యే బూర్ల ఆధ్వర్యంలో రూ.35 లక్షలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18: ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో పర్యటించి రూ.35 లక్షల విరాళాల్ని సేకరించారు. ఈ మొత్తం విరాళాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య, ఇతర నాయకులతో కలిసి రూ.35,08,800 డీడీని సీఎం చంద్రబాబుకు అందజేశారు. నియోజకవర్గ పరిశీలకులు భీమనేని వందనాదేవి, నాయకులు గింజపల్లి శివరాం ప్రసాద్, మన్నవ పూర్ణచంద్రరావు, ఇమ్మడి లీలామల్లేశ్వరరావు, గువ్వల సునీల్ చౌదరి, గింజపల్లి వెంకటేశ్వరరావు, పంగులూరి రామకృష్ణ రామినేని శ్రీనివాసరావు, జంపని హనుమంతరావు, కార్పొరేటర్ నూకవరపు బాలాజీ, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

న్యాయవాది రూ.2.35 లక్షల విరాళం

వినుకొండ, సెప్టెంబరు 18: హైకోర్టు సీనియర్ న్యాయవాది ముత్తినేని


లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న ముత్తినేని కోటేశ్వరరావు దంపతులు

కోటేశ్వరరావు, సునీత దంపతులు సచివాలయంలో మంత్రి నారా లోకేశ్‌ని కలిసి రూ.2.35 లక్షల చెక్కును బుధవారం అందజేశారు.

డీఎస్సార్ ఫ్రెండ్స్ సర్కిల్ చేయూత

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18: వరద బాధితులకు దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలబడ్డారు. బుధవారం ఉండవల్లిలోని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నివా


సీఎం చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న మధుబాబు

సంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ చేతుల మీదగా రూ.6,01,116 చెక్కును అందజేశారు. దామచర్ల శ్రీనివాసరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, నెల్లూరి కాశయ్య, మొవ్వా వేణుబాబు, కందే శ్రీనివాస్, సురేష్, దామచర్ల వంశీకృష్ణ, కోడెల బాలాజీ, ఆనంద కుమార్, డీఎన్‌డీఎల్ సురేష్, సుబ్బారావు పాల్గొన్నారు.

డెర్మటాలజిస్టుల రూ.5 లక్షలు

గుంటూరు (మెడికల్) సెప్టెంబరు 18: వరద బాధితుల సహాయం కోసం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజీ, వెనీరియాలజీ, లెప్రాలజీ (ఐఏ డీవీఎల్) ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5 లక్షల విరాళం అందించారు. అసోసియేషన్ రాష్ట్ర


చెక్కు అందజేస్తున్న డాక్టర్ కోటేశ్వరరావు దంపతులు


సీఎం చంద్రబాబుకు రూ. 20 లక్షల చెక్కు అందజేస్తున్న గద్దిపాటి సుధాకర్ దంపతులు, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణ

అధ్యక్షురాలు డాక్టర్ అత్తోట కవిత, కార్యదర్శి డాక్టర్ సౌజన్య, విజయవాడకు చెందిన డాక్టర్ అనురాధ, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి చెక్కును అందజేశారు.

బలిజేపల్లి గ్రామస్తులు రూ. 2 లక్షలు

రాజుపాలెం, సెప్టెంబరు 18: మండలంలోని బలిజేపల్లి గ్రామస్తులు తమ వంతుగా రూ.2లక్షలు బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసి చెక్కును అందజేశారు.

మధుబాబు ఆధ్వర్యంలో రూ. 10 లక్షలు

దుర్గి, సెప్టెంబరు 18: టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు బుధవారం ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు గృహానికి వెళ్లి రూ. 10 లక్షల చెక్కును అందజేశారు. లింగా బ్రహ్మయ్య, మునగాకుల


చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న కవిత, సౌజన్య, అనూరాధ

రామలక్ష్మయ్య, గాలి శ్రీను, తక్కెళ్లపాటి పెద్దబ్బాయి, యాగంటి వెంకటేశ్వర్లు, నిదానంపాటి అమ్మవారి ఆలయ ఛైర్మన్ యాగంటి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

గుంటూరు ల్యాబ్ అండ్ ఎక్స్-రే ఓనర్స్ అసోసియేషన్ వితరణ

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వరద బాధితుల సహాయార్థం గుంటూరు ల్యాబ్ అండ్ ఎక్స్-రే ఓనర్స్ అసోసియేషన్ ముందుకొచ్చింది. రూ. లక్ష ఆర్థిక సహాయంతో పాటు సుమారు 10 వేల


చెక్కు అందజేస్తున్న గుంటూరు ల్యాబ్ అండ్ ఎక్స్-రే ఓనర్స్ అసోసియేషన్ నాయకులు

మందికి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా రక్త పరీక్షలతో పాటుగా నిత్య అవసరాల పంపిణీలో కూడా పాలుపంచుకొన్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఆనం సంజీవరెడ్డి తెలిపారు. సెక్రెటరీ తాడే కోరు శ్రీహరి, నగర అధ్యక్షుడు వెంకట లక్ష్మణ్, సెక్రెటరీ బి.శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్ వి రమణ, నేషనల్ ఎక్స్-రే కృష్ణ, మహమ్మద్ మస్తాన్ పాల్గొన్నారు.

రూ. 2.50 లక్షల చెక్కు అందజేత..

గుంటూరు, సెప్టెంబరు 18: నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుడివాడ జయకుమార్ నేతృత్వంలోని బృందం బుధవారం మంత్రి లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలసి వరద బాధితుల సహాయార్థం రూ. 2.50 లక్షల చెక్కును అందజేశారు. సంఘ


సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న శరత్‌బాబు


నారా లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్, డీఎస్సార్ ఫ్రెండ్స్ సభ్యులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు, బీజీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ అధికారి రూ. లక్ష సాయం

రోటరీ క్లబ్ సెంటినల్ సభ్యులు, అమ్మనాన్న ఛారిటబుల్ సభ్యులు, ఆర్టీసీ రిటైర్డ్ అధికారి గోకనకొండ శరత్‌బాబు వరద బాధితుల సహాయార్థం రూ. లక్ష సాయం చేశారు. సీఎం చంద్రబాబును కలిసి రూ. లక్ష చెక్కును అందజేశారు.

వరద బాధితులకు రూ.లక్ష విరాళం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18 : తెనాలికి చెందిన దంపతులు రూ.లక్ష విరాళం అందించారు. సీఎం చంద్రబాబుకు బుధవారం చెక్కు అందజేశారు. ప్రొఫెసర్ ముద్దన కోటేశ్వరరావు, డాక్టర్ ముద్దన కస్తూరిబాయి, వాసిరెడ్డి శ్రీకాంత్‌లు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.


సీఎం చంద్రబాబు నాయుడుకి రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్న బలిజేపల్లి గ్రామస్తులు

లాఫింగ్ క్లబ్ సభ్యుల చేయూత

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18: వరద బాధితులకు లాఫింగ్ క్లబ్ సభ్యులు, ఫ్రెండ్స్ వాకర్స్ సభ్యులు అండగా నిలబడ్డారు. క్లబ్ తరుపున రూ 2 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ పి శ్రీనివాసులుకి అందజేశారు. ఫ్రెండ్స్ వాకర్స్ అధ్యక్షుడు పెద్ది శివరామ్ ప్రసాదు, సభ్యులు ధర్మా కిషోర్, సంధ్య, లక్ష్మీ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం


చెక్కు అందజేస్తున్న నవ్యాంధ్రప్రదేశ్ ప్లాస్టిక్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయకుమార్, నరేంద్ర

పెదకాకాని, సెప్టెంబరు 18: ఏపీఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఆఫీసర్, రోటరీ క్లబ్ సెంటినల్ సభ్యులు, అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు గోకనకొండ శరత్ బాబు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ లక్ష చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేశారు. టీడీపీ నాయకులు పిల్లి మాణిక్యారావు, జర్నలిస్ట్ కుమార్ పాల్గొన్నారు.

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18: గుంటూరు మెడికల్ కళాశాల 1990 ఏడాదికి చెందిన వైద్య విద్యార్థులు వరద బాధితులకి చేయూతనిచ్చారు. చల్లపల్లి మండలం, అముద్రలంక గ్రామంలో నష్టపోయిన వరద బాధితులకు బుధవారం 500 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేశారు.


కలెక్టర్ నాగలక్ష్మికి చెక్కు అందజేస్తున్న లాఫింగ్ క్లబ్ సభ్యులు

ట్రాక్టర్ డ్రైవర్ దారుణ హత్య


శివరామకృష్ణ (ఫైల్ ఫొటో)

కొల్లూరు, సెప్టెంబరు 18 : నిద్రిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను ఓ యువకుడు గుదిబండతో కొట్టి హత్య చేసిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని పోతార్లంక గ్రామానికి చెందిన దంతాల శివరామకృష్ణ అలియాస్ శ్రీరామయ్య (32) పంచాయతీ కార్యాలయం వద్ద బల్లపై పడుకుని నిద్రిస్తున్నాడు. పక్కనే గ్రామానికి చెందిన విష్ణు మొలకల తరుణ్‌సాయి తన స్నేహితులతో మద్యం తాగి వారు వెళ్లిన అనంతరం నిద్రిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను గుదిబండతో కొట్టి చంపాడు. పైగా డ్రైవర్ సోదరుడు విజయ్‌కుమార్‌కు ఫోన్ చేసి మీ అన్నను హత్య చేశాను శవాన్ని తీసుకు వెళ్లాలని చెప్పడంతో డ్రైవర్ సోదరుడు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని హత్య జరిగిన విషయాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు వివరించాడు. సమాచారం అందుకున్న సీఐ వీరాంజనేయులు, ఎస్ఐ ఏడుకొండలు పోతార్లంక చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. హత్యకు గల కారణాలు విచారించగా హత్యకు గురైన డ్రైవర్ తన భార్యతో యువకుడిని మాట్లాడవద్దని మందలించడంతో కక్ష పెంచుకుని ఈ దారుణానికి ఒడి గట్టాడని పోలీసులు తెలిపారు. మృతుని భార్య ఆర్నెల్ల క్రితం పొన్నూరు మండలం మామిళ్లపల్లిలోని తన పుట్టింటికి వెళ్లింది. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు సీఐ పర్యవేక్షణలో ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం తెనాలి వైద్యశాలకు తరలించారు.

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

మంగళగిరి, సెప్టెంబరు 18: నగదు తీసుకుని చెల్లించని కారణంగా ఫిర్యాదుదారుడు నిందితుడు ఇచ్చిన చెక్కును బ్యాంక్‌లో వేయగా నగదు లేవని రావడంతో ఫిర్యాదుదారుడు నిందితునిపై మంగళగిరి కోర్టులో చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. ఈ కేసులో వాదోపవాదనల అనంతరం నిందితునికి ఏడాది జైలు శిక్ష, రూ.2.50లక్షల కాంపెన్సేషన్ ఫిర్యాదుదారునికి చెల్లించాలంటూ మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సురేష్‌బాబు బుధవారం తీర్పు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి.. మంగళగిరికి చెందిన దర్శి పాండురంగ విఠల్ వద్ద స్థానికంగా ఉండే శాంబ్రావు పెదకోటయ్య రూ.2 లక్షలు కుటుంబ ఖర్చు నిమిత్తం తీసుకుని 2018లో ప్రో నోటు రాశారు. అనంతరం 2020లో రూ.5,50,000లకు చెక్కును ఫిర్యాదుదారునికి అందజేయగా అతను సదరు చెక్కును తన బ్యాంకు ఎస్‌బీఐ మంగళగిరిలో వేయగా నగదు లేవని రావడంతో న్యాయవాది ద్వారా నోటీసు ఇచ్చి కోర్టులో కేసు దాఖలు చేశారు. వాదోపవాదనల అనంతరం నిందితునిపై నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు శిక్ష, రూ.2.50లక్షల కాంపెన్సేషన్ ఫిర్యాదుదారుడికి చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

కర్నూలు జిల్లా ఎద్దులకు ప్రథమ స్థానం

ప్రత్తిపాడు, సెప్టెంబరు 18: ప్రత్తిపాడులో జరుగుతున్న జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు పోటా పోటీగా సాగుతున్నాయి. మూడో రోజున నాలుగు పళ్ల విభాగంలో పోటీలు ఉత్కంఠ భరితంగా సాగాయి. ఈ పోటీలలో కర్నూలు జిల్లా బి తాండ్రపాడుకు చెందిన ఏ. చినరత్నంకు చెందిన ఎద్దులు 5100 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. అలాగే ప్రకాశం జిల్లా కొమరోలు మండలం పాములపల్లి గ్రామానికి చెందిన గోపు వెంకటేశ్వరరెడ్డి ఎద్దుల జత 4759.6 అడుగుల దూరం లాగి ద్వితీయ స్థానంలో నిలిచింది. నంద్యాల జిల్లా సంజాముల మండలం, నుస్సెం గ్రామానికి చెందిన కొనుదుల హరినాథ్ రెడ్డి ఎద్దుల జత 4640.1 అడుగుల దూరం లాగి తృతీయ స్థానంలో నిలిచింది. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడుకు చెందిన బౌతి వెంకటరెడ్డి ఎద్దుల జత 4608.2 అడుగుల దూరం లాగి నాలుగో స్థానంలో, పల్నాడు జిల్లా మాచవరంకు చెందిన అత్తులూరి లక్ష్మీ తిరుపతమ్మ ఎద్దుల జత 4560.7 అడుగుల దూరం లాగి ఐదో స్థానంలో, ప్రకాశం జిల్లా కారంచేడు మండలం, కొశవరప్పాడుకు చెందిన గంటా సుబ్బయ్య ఎద్దుల జత 4492.8 అడుగుల దూరం లాగి ఆరో స్థానంలో, రాచర్ల మండలం ఆకవీడుకు చెందిన లింగసాయి నాయుడు కు చెందిన ఎద్దులు 4290.3 అడుగుల దూరం లాగి 7వ స్థానంలో, రాచర్ల మండలం అక్కపల్లెకు చెందిన బత్తుల భూపాల్ ఎద్దుల జత 4200 అడుగుల దూరం లాగి ఎనిమిదో స్థానంలో నిలిచాయి. ఈ స్థానాలు సాధించిన వారికి కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు. పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు.


కర్నూలు జిల్లా ఎద్దులు

అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా

కొల్లూరు, సెప్టెంబరు 18 : కృష్ణానదికి వరద నీరు క్రమేపీ తగ్గుముఖం పట్టడంతో ఇసుకాసురులు విజృంభిస్తున్నారు. అర్ధరాత్రిళ్లు అరవింద వారధికి అత్యంత సమీపంలో ఇసుక అక్రమ తవ్వకాలు చేస్తున్నారు. అరవింద వారధి వద్ద ఇసుక అక్రమ రవాణాను నిలువరించేందుకు రెవెన్యూ, పోలీసులను నియమించినా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. కొల్లూరు మండల పరిధిలోని పెసర్లంక అరవింద వారధి, గాజుల్లంక గ్రామాల పరిధిలో ప్రతిరోజూ అర్ధరాత్రుళ్లు కృష్ణానదిలో అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతుంది. ఆయా గ్రామాల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన నిఘా బృందాలు అక్రమ ఇసుకాసూరుల నుంచి మామూళ్లు తీసుకుని ట్రాక్టర్లను అడ్డుకోకుండా వదిలి వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైగా అక్రమ రవాణా చేసే కొంతమంది మరికొందరి ట్రాక్టర్లు ఇసుక రవాణా కోసం వచ్చి కృష్ణానదిలో ఇసుకను నింపుకుని వెళుతుంటే ఓర్వలేక ఆయా ట్రాక్టర్లను మామూళ్లకు అలవాటు పడిన రెవెన్యూ, పోలీసు సిబ్బందికి సమాచారం ఇచ్చి పట్టిస్తున్నారు. చేతివాటానికి అలవాటు పడిన ఆయా శాఖల సిబ్బంది సైతం ఇసుకాసూరులు చెప్పినట్లుగా వింటూ ఆ వాహనాలను స్టేషన్‌కు తరలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వాహనాలు సైతం బడా నాయకులు సిఫారసులతో పోలీసులు విడిచి పెడుతున్నారు. కేసులు లేకుండా వాటిని వదిలి వేసేందుకు ఒక్కొక్క ట్రాక్టర్‌కు భారీగా నగదును ఆ ట్రాక్టర్ల యజమానులు ముట్టజెప్పుతున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎగువ లంక గ్రామాల ప్రజల కోసం నిర్మించిన అరవింద వారధి వద్దే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని వీటి వల్ల వంతెనకు ప్రమాదం ఏర్పడుతుందని లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్ల పాటు వంతెన కోసం ప్రభుత్వాల చుట్టు ప్రదక్షిణలు చేసి సాధించుకున్న వంతెనకు ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ముప్పు ఏర్పడే పరిస్థితులు తలెత్తుతున్న అధికార యంత్రాంగం మాత్రం అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయలేకపోతున్నాయి. మామూళ్ల మత్తు నుంచి వీడి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని పోలీసు, రెవెన్యూ శాఖలను లంక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

అమృతలూరు, సెప్టెంబరు 18 : మూల్పూరులో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం తాతా సాంబశివరావు (35) అనే కౌలురైతు 10 ఎకరాలు మాగాణి భూమి సాగు చేస్తున్నాడు. గతేడాది తుఫాను కారణంగా వేసి పంట నేలపాలు కావడంతో చేతికి ఏమి రాలేదు. పంట తీవ్ర స్థాయిలో దెబ్బతినడంతో దమ్ము చేయించాడు. దీంతో ఆర్థికంగా నష్టపోవంతోపాటు, అప్పులు పాలు అయ్యాడు. ఈ ఏడాది కూడా వెద సాగు చేపట్టాడు. ఈ క్రమంలో ఇటీవల కురిసిన వర్షాలకు కొంతమేర పంట ముంపునకు గురి కావడంతోపాటు, నాటు వేసిన పొలంలో మందులు పిచికారి చేసినా కలుపు అదుపు కాలేదు. దీంతో మనస్తాపంతో మంగళవారం ఉదయం నుంచి పొలం వద్దే ఉన్నాడు. భార్య పొలంలో పని చేస్తున్న క్రమంలో మధ్యాహ్నం ఇంటికి వచ్చి ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాంబశివరావుకు భార్య, 5ఏళ్ల బాలిక, మూడేళ్ల బాలుడు ఉన్నారు. వ్యవసాయశాఖ అధికారులు సాంబశివరావు ఇంటికి, సాగు చేస్తున్న పొలంను పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసేందుకు నిరాకరించడంతో వెనుదిరిగారు. దీనిపై పోలీసులకు ఏలాంటి సమాచారం అందలేదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	121, 129,140
చికెన్ విత్ స్కిన్	228.00
చికెన్ స్కిన్ లెస్	238.00



అర్జీలను స్వీకరిస్తున్న నక్కా ఆనందబాబు, నసీర్

పేదల సమస్యల సత్వర పరిష్కార వేదిక పీజీఆర్ఎస్

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): పేదప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేయడం హర్షణీయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మోహమ్మద్ నసీర్ అన్నారు. మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో మాజీ మంత్రి వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబుతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు జరిగిన అన్యాయాలను, తమపై జరిగిన దాడులను, తమకు ప్రభుత్వ పథకాలు అందకుండా చేసిన వైనాన్ని ప్రజలు విన్నవించుకున్నారని, ఆయా సమస్యలను 15 నుండి 30 రోజులలో పరిష్కరించనున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము

నాట్కో కేన్సర్ సెంటర్ వైద్య సేవలు భేష్

● గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము వెల్లడి

గుంటూరు (మెడికల్) సెప్టెంబర్ 18: రాష్ట్రంలో వైద్యసేవలకు చక్కటి పేరున్న గుంటూరు ప్రభుత్వాస్పత్రి రీతిలో గుడివాడ ప్రభుత్వాస్పత్రిని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే వెనిగళ్ల రాము తెలిపారు. బుధవారం మాచర్ల టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితో కలసి గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుత్రిలోని నాట్కో కేన్సర్ సెం టర్‌ను ఆయన సందర్శించారు. అక్కడి రోగులకు అందుతున్న వైద్య సేవ లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ నాట్కో ట్రస్ట్ రూ.40 కోట్లతో ఈ సెంటర్‌ను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. గుడివాడలో కూడా ఈ తరహా ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ కేన్సర్ చికిత్సలకు హైదరాబాద్, చెన్నై వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గుంటూరు జీజీహెచ్‌లో చక్కటి వైద్య చికిత్సలు లభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం నాట్కో కేన్సర్ సెంటర్‌లో పని చేస్తున్న నర్సులు తమ సమస్యలపై ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందజేయగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కనపర్తి శ్రీనివాసరావు, ఎం.మ్యానీ, నాట్కో సమన్వయ కర్త వై.అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

ఎస్ఈ విజయ్‌కుమార్ ఆకస్మిక తనిఖీలు

గుంటూరు, సెప్టెంబరు 18: విద్యుత్ గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ (ఎఫ్ఏసీ)గా ఇటీవల ఇన్‌చార్జ్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ నగరంలోని పలు సెక్షన్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బ్రాడీపేటలోనున్న డీ1 సెక్షన్ కార్యాలయంలో బుధవారం గుంటూరు టౌన్-1 ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబుతో కలిసి ఎస్ఈ ఆకస్మిక తనిఖీ చేశారు. సెక్షన్‌కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరు, విద్యుత్ లైన్ల నిర్వహణ గురించి తెలుసుకున్నారు. డీ1 సెక్షన్ ఏఈ అంజనేరావు పాల్గొన్నారు.

మహోన్నత గాంధేయ వాది వావిలాల

గుంటూరు, సెప్టెంబరు 18: ప్రజా సమస్యలపై అలు పెరగకుండా ఎనిమిది దశాబ్దాల పాటు అవిశ్రాంత పోరాటం జరిపిన మహోన్నత గాంధేయ వాది, మచ్చ లేని ప్రజాప్రతినిధి వావిలాల గోపాలకృష్ణయ్య అని విద్యావేత్త ఈ.చంద్రయ్య కొనియాడారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో బుధవారం వావిలాల జయంతి కార్యక్రమం జరిగింది.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం: డీఆర్ఎం ఎం.రామకృష్ణ

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతీ ఒక్కరూ నిషేధించాలని గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ ఎం.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు రైల్వేస్టేషన్‌లో ప్లాస్టిక్ నిషేధంపై నాటక ప్రదర్శన జరిగింది. ప్రయాణికులకు కాటన్ బ్యాగులు పంపిణీ చేశారు. ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి పీపీఈ కిట్‌లు అంద జేశారు.

నేడు గుంటూరులో మంత్రి పార్థసారథి పర్యటన

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి గురువారం గుంటూరులో పర్యటించనున్నారు. ఉదయం పదిన్నర గంటలకు గుంటూరులోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని అధికారులు, ప్రముఖులతో సమావేశమవుతారు.. అక్కడి నుంచి పేరేచర్లలోని హౌసింగ్ లే అవుట్‌ను పరిశీలిస్తారు. లబ్ధిదారులు, ఆప్షన్- 3 కాంట్రాక్టర్లతో మాట్లాడతారు. మధ్యాహ్నం 2 గంటలకు ఏటుకూరు రోడ్డులోని సొసైటీ గోడౌన్‌ను పరి శీలిస్తారు. అనంతరం విజయవాడ చేరుకుంటారు.

జమిలి ఎన్నికలు శుభపరిణామం

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18: ఒకే దేశం, ఒకే ఎన్నికలు విధానమైన జమిలి ఎన్నికలకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం శుభపరిణామమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాండురంగ విఠల్ అన్నారు. బుధవారం అమరావతి రోడ్డులోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

భాష్యం ఆధ్వర్యంలో గణనాథుడి నిమజ్జనం




పూజలో పాల్గొన్న భాష్యం రామకృష్ణ తదితరులు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 18: స్థానిక చంద్రమౌళినగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం నిమజ్జనం బుధవారం ఘనంగా నిర్వహించారు. గత పదకొండు రోజులుగా క్యాంపస్‌లో కొలువుదీరి పూజలందుకున్న గణనాథుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో లడ్డూను రూ. 36 వేలకు భాష్యం రామకృష్ణ తనయుడు సాకేతరామ్ సొంతం చేసుకున్నారు. నిమజ్జనంలో భాగంగా తల్లి పేరమ్మ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆపన్నులకు శ్రీ భ్రమర ట్రస్ట్ చేయూత

● శ్రీ భ్రమర ట్రస్ట్ ద్వారా గళ్ళా రామచంద్రరావు విస్తృత సేవలు

● ఎంబీబీఎస్ విద్యార్థినికి ఐదేళ్లపాటు ఫీజు మొత్తం చెల్లింపునకు హామీ



విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న శ్రీ భ్రమర టౌన్‌షిప్స్ అధినేత గళ్ళా రామచంద్రరావు, ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, సెప్టెంబరు 18: శ్రీ భ్రమర ట్రస్టు పేరుతో శ్రీ భ్రమర టౌన్‌షిప్ అధి నేత గళ్ళా రామచంద్రరావు ఆధ్వర్యంలో ఆపన్నులకు చేయూత అందిస్తున్నారు. ఒడిసా రాష్ట్రం నుండి ఎన్నో ఏళ్ల క్రిందట నగరానికి వచ్చి స్థిరపడిన కృష్ణానంద్ సింగ్ కుమార్తె శృతి సింగ్ అనే పేద విద్యార్థిని ఎంబిబిఎస్ చదువు నిమిత్తం ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతునట్టు ఓ పత్రిక కథనం ద్వారా తెలుసుకున్న రామచంద్రరావు వెంటనే స్పందించారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్డు లోని తమ కార్యాలయంలో రామచంద్రరావు, పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు విద్యార్థినితో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థిని భవిష్యత్తుకి భరోసా కల్పించారు. గుంటూరు నగరానికి చెందిన విద్యార్థిని శృతి సింగ్‌కి తండ్రి లేకపోవడంతో, తల్లి కష్టంపై ఆధారపడి చదువుకుంటోంది. శృతి సింగ్‌కు డాక్టర్ కావాలనే కల నెరవేరాలంటే కచ్చితంగా ఆర్థిక సహకారం అవసరం. ఈ విషయం తెలుసుకున్న రామచంద్రరావు బుధవారం శ్రీ భ్రమర ట్రస్టు ద్వారా ఆ విద్యార్థినికి ఆర్థికంగా అండగా నిలబడనున్నట్లు భరోసా ఇచ్చారు. రామచంద్రరావు మాట్లాడుతూ శృతి సింగ్ ఐదేళ్ళ ఎంబిబిఎస్ చదువుకు అయ్యే కాలేజీ ఫీజులు మొత్తం ట్రస్ట్ ద్వారా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపన్న హస్తం అందిస్తూ ఉన్నతమైన విద్యను పేదలకి చేరువ చేయడంలో భ్రమరా ట్రస్ట్ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని అభినందించారు.

రెవెన్యూ వసూళ్లు వేగవంతం చేయాలి

● జీఎంసీ కమిషనర్ పీ.శ్రీనివాసులు



రెడ్డిపాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న నగర కమిషనర్ పీ.శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 18 :నగరంలో రెవెన్యూ వసూళ్ల వేగ వంతం చేయాలని, డ్రైవ్ మోడ్ లో అన్ అసెస్మెంట్లు, అండర్ అసెస్మెంట్లకు పన్ను విధింపు జరగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో అదనపు కమిషనర్ తో కలిసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు, ఇన్‌స్పెక్టర్లతో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల వారీగా వసూళ్ళపై సమీక్షించారు. పన్ను వసూళ్లలో పురోగతి ఉండాలని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. తదుపరి సమావేశానికి ఈ విషయంలో పురోగతి ఉండాలని, వసూళ్లకు వారపు లక్ష్యాన్ని నిర్దేశించాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. మొండిబకాయిదారుల నుండి పన్ను వసూళ్ళకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని, మొండి బకాయిదారులు స్పందించని పక్షంలో వారికి సంబంధించిన నీటి కుళాయి, విద్యుత్ సరఫరా నిలుపుదలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి పన్ను బకాయిల వసూళ్ళపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, డిప్యూటీ కమిషనర్లు టి.వెంకట కృష్ణయ్య, సిహెచ్. శ్రీనివాస్, రెవెన్యూ అధి కారులు బాలాజీ బాష, రెహమాన్, సూపరింటెండెంట్ వెంకట రామయ్య పాల్గొన్నారు.

లాలాపేట, పట్నంబజారులో ఆక్రమణల తొలగింపు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబర్ 18 : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో డ్రెయిన్లపై, రోడ్లపై ఆక్రమణలను ప్రజా ప్రయోజనాల దృష్ట్యా తక్షణం తొలగిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం లాలాపేట, పట్నంబజార్‌లోని పలు ప్రాంతాల్లో డ్రెయిన్లపై, రోడ్లపై ఉన్న ఆక్రమణలను డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ అజయ్ కుమార్, టీపీఎస్ సువర్ణకుమార్‌లు అక్రమ ఆక్రమణ దళంతో తొలగించారు.

జీఎంసీలో సెల్ఫీ పాయింట్, సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రారంభం

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబర్ 18 : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛత పాటించడం ప్రతి ఒక్కరి జీవన విధానం కావాలని, స్వచ్ఛత హి సేవాలో నగర పౌరులు విరివిగా పాల్గొనాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఐటిసి ఎంవేస్క్ ఫినిష్ సొసైటీ ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను, సిగ్నేచర్ క్యాంపెయిన్‌ని కమి షనర్ ప్రారభించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఐటిసి ఎంవేస్క్ ఫినిష్ సొసైటీ సెల్ఫీ పాయింట్, సిగ్నేచర్ క్యాంపెయిన్‌లో నగరపాలక సంస్థ అధి కారులు, సిబ్బందితో పాటు, సాదారణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొంటు న్నారన్నారు. స్వచ్ఛతా హి సేవా రెండో రోజు బుధవారం నాడు పలు అంశాలపై అవ గాహన శిబిరాలను నిర్వహించామన్నారు.

రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 18: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, 3 రోజుల్లో విస్తరణపై డ్రాఫ్ట్ నివేదిక ఇవ్వాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం రెడ్డిపాలెం రోడ్డు విస్తరణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లా డుతూ నూతనంగా నిర్మించే రోడ్లను ఎండ్ టు ఎండ్ చేపట్టేలా ప్రతి పాదనలు సిద్ధం చేయాలన్నారు. రెడ్డిపాలెం మెయిన్‌రోడ్డులో చెత్తకుప్పలు అధికంగా ఉన్నాయని, అద నపు ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వాటిని తొలగించాలని ఆదేశించారు. అనంతరం నగర పాలక సంస్థ వెహికిల్ షెడ్‌ని తనిఖీ చేశారు. నగరంలో చెత్త తరలించేందుకు విని యోగించే ఏ వాహనం రిపేరు పేరుతో ఆగేందుకు వీలు లేదని, పది రోజుల్లోగా వాహనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని, రెండు రోజుల్లోగా మరమ్మతులు పూర్తి చేసేందుకు ఇంజినీరింగ్ అధికారులు తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ-ఆటోల సర్వీస్ సెంటర్‌ని పది రోజుల్లో వెహికిల్ షెడ్‌లో ఏర్పాటు చేయాలని ఏజన్సీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. పర్యటనలో ఎస్ఈ శ్యాం సుందర్, ఈఈ కొండారెడ్డి, డిఈఈ సతీష్, టిపిఎస్ సువర్ణ కుమార్ పాల్గొన్నారు.

నలుగురు సీఐలకు డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి.. పోస్టింగ్స్

గుంటూరు, సెప్టెంబరు 18 :రాష్ట్రంలో పలువురు సీఐలకు డీఎస్పీలుగా ఉద్యో గోన్నతి లభించింది. దీనిలో భాగంగా గుంటూరు రేంజ్‌లో నలుగురు సీఐలకు డీఎస్పీలుగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ డిజిపి ద్వారకా తిరుమలరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గుం టూరు రేంజ్‌కి చెందిన ఎంరత్తయ్య, ఎండి మోయిన్, కె సుధాకర్ బాబు, పీ.అక్కేశ్వరరావు తదితరులకు డిఎస్పీలుగా ఉద్యోగన్నతి కల్పిం చారు. అనంతరం వారికి పోస్టింగ్స్ ఇచ్చారు. ఎం.రత్తయ్య, కే.సుధాకర్ బాబులను ఇంటెలిజెన్స్‌కి బదిలీ చేశారు. అదేవిధంగా ఎండీ మొయిన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. అక్కేశ్వరరావును గుంటూరు డీఎస్ఆర్‌పీలో నియమించారు.

ట్రాఫిక్ డీఎస్పీగా రమేష్ బాధ్యతల స్వీకరణ

గుంటూరు, సెప్టెంబరు 18 : గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీగా ఎం.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన డీఎస్పీల బదిలీల్లో భాగంగా డీజీపీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న రమేష్‌ను గుంటూరు టౌన్ డీఎస్పీగా నియమించారు. ఈ మేరకు బుధవారం ఆయన ట్రాఫిక్ డిఎస్పీ కార్యా లయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లా కలెక్టర్, ఐజి, జిల్లా ఎస్పీ తదితర ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. రమేష్ మీడియాతో మాట్లాడుతూ నగరంలో ప్రధానంగా ట్రాఫిక్ జఠిలంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా సీతారామయ్య బాధ్యతల స్వీకరణ

గుంటూరు, సెప్టెంబరు 18 : జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా టీ.సీతారామయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎమ్మిగనూరు డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సీతారామయ్యను గుంటూరు స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నియమించారు. గతంలో ఆయన గుంటూరు నగరంలో ఎస్సైగా, సీఐగా సుదీర్ఘకాలం పనిచేశారు. గత ఎన్నికలకు ముందు వరకు ఈస్ట్ డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న సీతారామయ్యను ఎన్నికల నిబంధనావళి నేపథ్యంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు.

ముగ్గురు దివ్యాంగులకు ఎన్‌హెచ్ఎఫ్‌డీసీ కింద లబ్ధి

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి పథకం ఎన్‌హెచ్ఎఫ్‌డీసీ కింద జిల్లాలో ముగ్గురికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందింది. బుధవారం కలెక్టరేట్‌లో తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన బడావత్ సైదులుకు డెయిరీ ఫాం, గుంటూరు నగరం చుట్టుగుంట 10వ లైనుకు చెందిన వెలుగు శివప్రసాద్‌కు టెంట్‌హౌస్, దుగ్గిరాల మండలం పెదకొండూరుకు చెందిన కనుమోలు అర్జునరావుకు రెడీమేడ్, జనరల్ స్టోర్ నిర్వహణ నిమిత్తం ఎన్‌హెచ్ఎఫ్‌డీసీ కింద ఆర్థికసాయాన్ని కలెక్టర్ నాగలక్ష్మి అందజేశారు. ఈ స్కీమ్ కింద ఇచ్చే రుణాన్ని 6 శాతం వడ్డీతో 60 సమాన వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

గుంటూరు, సెప్టెంబరు 18 : ప్రజలు రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా ఆయా నేరాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డెబిట్/క్రెడిట్ కార్డు కొత్త వారికి ఇవ్వరాదన్నారు. అంతేగాక పాస్‌వర్డ్‌గానీ, కార్డు నెంబరు గానీ వారికి చెబితే క్షణాల్లో ఖాతా ఖళీ అవుతుందన్నారు. ఏ మాత్రం ఏమరపాటు పడిన భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. లావాదేవీలు చేసేటప్పుడు మీ క్రెడిట్/డెబిట్ కార్డు పిన్ నెంబర్ ఎవరికీ కనపడకుండా జాగ్రత్త వహించాలన్నారు. కాస్త ఆలస్యమైనా ప్రజలే ఏటీఎం సెంటర్ల వద్ద లావాదేవీలు చేసుకుని, సైబర్ నేరాలను అరికట్టాలని కోరారు. ఏదైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే గోల్డెన్ అవర్స్ లోగా దగరలోని పోలీసులను లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1930ను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

33 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

గుంటూరు, సెప్టెంబరు 18: చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ అనే బీసీ వర్గాల చిరకాల స్వప్నం నిజం చేసేందుకు ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం కార్యచరణ సిద్ధం చేయడం హర్షణీయమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. అమరావతి రోడ్‌లోని జనసేన పార్టీ గుంటూరు పశ్చిమ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు బీసీ వర్గాల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం పెంపొందించేందుకు ప్రత్యేకంగా బీసీ ప్రొటె క్షన్ యాక్ట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు.త్వరలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అన్ని బీసీ వర్గాల వారితో ప్రత్యేక సదస్సు నిర్వహించి, సీఎం, డిప్యూటీ సీఎంలకు అభినందనలు తెలియజేస్తామన్నారు.

కాపుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): కాపుల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని టీడీపీ గుంటూరు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మేళం సైదయ్య అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నిర్మాణానికి అనుమతిచ్చిన వాటిలో గుంటూరులోని కాపు భవనానికి కూడా అన్ని అను మతులిచ్చి నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని కోరారు.

మెడికల్ కాలేజీలోని కార్యాలయం కేటాయించండి

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18 : గుంటూరు మెడికల్ కాలేజీలోని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయ భవనాన్ని ఆస్కార్‌రావు నేతృత్వంలోని గుంటూరు జిల్లా ప్రస్తుత కార్యవర్గానికి కేటాయించాలని కోరుతూ సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా శాఖకు నేతలు బుధవారం మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించినట్లు నేతలు వెల్లడించారు. కార్యక్రమంలో పవన్, అమ్మయ్య, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సగం జీతం సెలవు నిబంధనలు

● ఈదర వీరయ్య

గుంటూరు, సెప్టెంబరు 18: ఉద్యోగులకు కల్పించిన విభిన్న రకాల సెలవులు, సౌల భ్యాలలో సగం జీతం సెలవు కూడా ఒకటని పెన్షన్‌దారుల చర్చావేదిక అధ్యక్షుడు ఈదర వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగి పూర్తి చేసిన ప్రతి సంవత్సరపు 20 రోజుల చొప్పున సగం జీతం సెలవు ఖాతాలో జమ చేయాలని, అనగా సర్వీస్ పూర్తి చేసిన తేదీకి అదనపు 20 రోజులు జమ చేయాలన్నారు. సగం జీతం సెలవులో ఉం డగా సెలవు మధ్యలో ఆ సంవత్సరం పూర్తి చేసిన సందర్భాల్లో సెలవు నుంచి తిరిగి వచ్చి డ్యూటీలో చేరిన తరువాత సగం జీతం సెలవు ఖాతాలో ఆ సంవత్సరపు 20 రోజుల సెలవు నిల్వపై, అదే విధంగా ఒకసారి వినియోగించు కోవడానికి గరిష్ట పరి మితి లేదన్నారు. ఈ సెలవు జమ చేయడానికి డ్యూటీ కాలంతో పాటు అన్ని రకాల సెలవుపై వెళ్ళి కాలాలను కూడా పూర్తి సంవత్సరపు సర్వీస్ కింద పరిగణిస్తారన్నారు. సగం జీతపు సెలవు జమ చేసే విషయంలో ముఖ్యంగా గమనించాల్సింది అర్జిత సెలవు మాదిరి జనవరి, జూలై మొదటి తేదీకి జమ చేయరని తెలిపారు. సంవత్సరపు సర్వీస్ పూర్తి చేసిన తర్వాతనే సగం జీతపు సెలవు ఖాతాకు జమ చేస్తారని, ఈ సెలవును వైద్య ధృవీకరణ పత్రం ఆధారంగా కానీ, లేక సొంత వ్యవ హారాలపై కానీ మం జూరు చేస్తారని పేర్కొన్నారు. ప్రొబేషన్ కాలం సంతృప్తికరంగా పూర్తి చేసిన సుపీ రియర్ సర్వీస్ ఉద్యోగులు, అదే విధంగా నాల్గో తరగతి సర్వీస్‌కు చెందిన రెగ్యులర్ ఉద్యోగులందరికి వర్తిస్తాయని, ప్రొబేషన్ కాలం సంతృప్తికరంగా పూర్తిచేయని సుపీరియర్, లాస్ట్ గ్రేడ్ సర్వీస్‌లకు చెందిన శాశ్వతేతర పూర్తి చేసిన ప్రతి ఏటా సర్వీ స్‌కు 20 రోజుల చొప్పున సగం జీతం సెలవు జమ చేయాలని తెలి పారు. అయితే సుపీరియర్ సర్వీస్‌కు చెందిన ఉద్యోగులకు ఒక ఏడాది సర్వీస్ పూర్తి చేసిన తర్వాతనే మెడికల్, సర్టిఫికెట్‌పై మంజూరు చేస్తారని వివరించారు. తాత్కాలిక ఉద్యోగులు, ఏపీ స్టేట్ సబ్ ఆర్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని 10ఏ-1 నియమం ప్రకారం నియమించిన ఎమర్జెన్సీ ఉద్యోగులు సగం జీతం సెలవుకు అర్హులు కారని వీరయ్య తెలిపారు.

పంట నష్టపోయిన రైతులు ఈ-కేవైసీ చేయించుకోవాలి

గుంటూరు సిటీ, సెప్టెంబరు 18: గుంటూరు జిల్లాలో వరద వల్ల పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించే ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ-కేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించి వేలిముద్ర ద్వారా కానీ, ఓటీపీ ప్రక్రియ ద్వారా కానీ ఈ-కేవైసీ చేయించుకోవాలనిసూచించారు. ఈ-కేవైసీ పూర్తి చేసిన వారికి మాత్రమే నష్ట పరిహారం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. జిల్లాలోని రైతులు అశ్రద్ధ చేయకుండా ఈప్రక్రియను పూర్తి చేయాలని వెంకటేశ్వర్లు కోరారు.

టార్గెట్ల పేరుతో వేధింపులు ఆపండి: పోస్టల్ ఉద్యోగులు

గుంటూరు(తూర్పు). సెప్టెంబరు 18: ఆచరణ సాధ్యం కాని టార్గెట్లు, ఆన్‌లైన్ కోర్సులపేరుతో ఉన్నాతాధికారులు చేస్తున్న వేధింపులు ఆపాలని పోస్టల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చంద్రమౌళినగర్‌లోని పోస్టల్ కార్యాలయం ఎదుట ఎన్ ఎఫ్ పీ ఈ, ఏ ఐజీ డీ ఎస్ యూ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిదాక్ కర్మయోగి, ఐగాట్ కర్మయోగి పేర్లతో ఆన్‌లైన్ ట్రైనింగ్ కోర్సులు ప్రతి నెలా పూర్తిచేయాలంటూ ఉన్నాతాధికారులు వేధిస్తున్నారని వాపోయారు. ఈ కోర్సులు పూర్తి చేయడానికి ఎటువంటి ఇంటర్నెట్ సదుపాయాలు, మొబైల్, ట్యాబ్‌లు ఇవ్వకుండా కోర్సులు ఎలా పూర్తిచేయాలని ప్రశ్నించారు. పూర్తి చేయకపోతే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఏపీఏఆర్ గ్రేడింగ్‌లు తగ్గిస్తామని, చార్జిషీట్లు ఇస్తామని, వెల్ఫేర్ సౌకర్యాలు నిలిపివేస్తామని, జీతాలు ఆపేస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డివిజన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. నిరసనల్లో సిహెచ్ విద్యాసాగర్, ఎం.శ్రీనివాసరావు, రాఘవేంద్ర ,కరీముల్లా పాల్గొన్నారు.

మార్కెట్‌లో మహీంద్రా 'వీరో'



వీరోను ఆవిష్కరిస్తున్న షోరూం నిర్వాహకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 18: నగరంలోని పయినీర్ ఆటో వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో సరికొత్త మహీంద్రా వీరో కమర్షియల్ వాహనాన్ని బుధవారం పయినీర్ గ్రూపు ఛైర్మన్ చుక్కపల్లి రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాటాడుతూ కమర్షియల్ శ్రేణీలో ఆలోచన కంటే ముందు వీరోలో టచ్ స్క్రీన్స్, ఎయిర్ బ్యాగ్స్, పవర్ విండోస్, అత్యుత్తమ పవర్, 10 అడుగుల కార్గో బాక్స్, 1600 కేజీ పేలోడ్, డీజిల్ వంటి ఫీచర్లు ఉన్నాయని అన్నారు. మూడు రంగుల్లో లభ్యమవుతున్న వీరో ప్రారంభ ధర రూ 8.49 లక్షలుగా ఉన్నట్టు పేర్కొన్నారు.

గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి: డేగల ప్రభాకర్



వేడుకల్లో పాల్గొన్న డేగల ప్రభాకర్

గుంటూరు, సెప్టెంబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రజలందిరిపై గణపయ్య ఆశీస్సులు ఉండాలని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ కోరుకున్నారు. స్థానిక పాత గుంటూరు రంగా బొమ్మ సెంటర్ గణేశ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్నదాన కార్య క్రమాన్ని డేగల ప్రభాకర్, జనసేన నాయకుడు బోన బోయిన శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ షేక్ షాజిల్ ప్రారం భించారు. ప్రభాకర్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను ప్రతిఒక్కరూ కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు ఏ.బాజి, ఏ.వెంకట్రావ్, ఎస్.సతీష్, జే.సురేష్, ఎం. శేఖర్, కే.సుబ్బారావు, జస్వంత్ పాల్గొన్నారు.

నూతన ఇసుక విధానంపై లారీ యజమానుల సుముఖత

గుంటూరు, సెప్టెంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నూతన ఇసుక విధానంపై జిల్లాలోని లారీ యజమానులు సుముఖత వ్యక్తపరిచినట్లు గనులు, భూగర్భ శాఖ ఉప సంచాలకుడు చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లాలోని లారీ యజమానులతో ఆయన అశోక్‌నగర్‌లోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీల మేరకు తాము స్టాక్‌యార్డుల నుంచి ఇసుకని రవాణ చేస్తామని యజమానులు ఒప్పందం చేసుకొన్నారు. డీడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని లారీ యజమానులంతా ప్రభుత్వం నిర్ణయం అమలుకు ముందుకు రావాలన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కేశం వెంకటేష్, గోల్డ్ బాబు, కొండా శేఖర్, షేక్ సాధిక్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

నవ్య | చిత్రజ్యోతి

గురువారం • 19 సెప్టెంబరు 2024

cinema@andhrajyothy.com

హేమ కమిటీ లాంటిది అవసరం లేదు

ఐశ్వర్యా రాజేశ్



'పరిశ్రమలో ఇప్పటివరకూ నేను లైంగిక వేధింపుల బారిన పడలేదు. నాకు తెలిసినంతవరకూ తమిళ చిత్రపరిశ్రమలో అలాంటి ఘటనలు జరిగిన దాఖలాలు లేవు. కాబట్టి మాలీవుడ్‌లో ఏర్పాటు చేసిన హేమ కమిటీ లాంటిది కోలీవుడ్‌లో ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదనుకుంటున్నాను' అని దక్షిణాది నటి ఐశ్వర్యా రాజేశ్ అన్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె పై వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ నిజంగా ఎవరైనా లైంగిక వేధింపుల బారిన పడితే, దానికి కారణమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి, మహిళల రక్షణే ముఖ్యం అని ఐశ్వర్య చెప్పారు.



మరో కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్ కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటివరకూ తాను లైంగికవేధింపుల బారిన పడలేదని ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. "ఎనిమిదేళ్ల వయసు నుంచే జాగ్రత్తగా ఉండడం నేర్చుకున్నాను. నా చుట్టూ ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండేదాన్ని. అప్రమత్తతో ఉండడం వల్లే నాకు వేధింపులు ఎదురుకాలేదు. మలయాళ చిత్రపరిశ్రమలో చాలా సినిమాలు చేశాను. అక్కడ మంచి వాతావరణమే ఉంది. పరిశ్రమలో కన్నా బయట ఎక్కువ నేరాలు జరుగుతున్నాయి. అక్కడ మహిళలకు రక్షణ కరవైందని' శ్రద్ధా శ్రీనాథ్ అన్నారు.

న్యాయం జరగాలి : అనసూయ



లైంగిక వేధింపులు ఎదుర్కొన్న మహిళలు ఎవరికీ భయపడకుండా, వెంటనే బయటపెట్టాలని నటి అనసూయ సూచించారు. జానీ మాస్టర్ చేతిలో లైంగిక వేధింపులకు గురైన మహిళా కొరియోగ్రాఫర్‌తో పలు సందర్భాల్లో కలసి పనిచేసినట్టు ఆమె సోషల్ మీడియాలో తెలిపారు. 'పుష్ప' చిత్రం సెట్స్‌లో ఆమె పనితీరు చూశాను, ప్రతిభావంతురాలు అని కితాబునిచ్చారు. ఆమెకు న్యాయం జరగాలని అనసూయ ఆకాంక్షించారు. మహిళల పైన సానుభూతి చూపడానికి పరిమితం కాకుండా వారికి అండగా నిలవాలని ఆమె ప్రజలను కోరారు.



ఎన్టీఆర్ కథానాయకుడిగా శివ కొరటాల దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'దేవర' చిత్రం ఈ నెల 27న విడుదలవుతోంది. చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచింది. బుధవారం ఎన్టీఆర్, జాన్వీకపూర్ రొమాంటిక్ లుక్‌ను విడుదల చేసింది.

విన్నవెంటనే ఆకట్టుకునేలా...



విష్వక్ సేన్, మీనాక్షీ చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మెకానిక్ రాకీ'. రవితేజ ముళ్లపూడి దర్శకత్వంలో రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. అక్టోబరు 31 విడుదలవుతున్న ఈ సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'ఓ పిల్లా'ను మేకర్స్ విడుదల చేశారు. విన్న వెంటనే ఆకట్టుకునేలా ఉన్న ఈ రొమాంటిక్ సాంగ్‌కు జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. కృష్ణ చైతన్య లిరిక్స్ అందించగా.. నకాశ్ అజీజ్ ఆలపించారు.

గుర్రం పై యోధుడు



కన్నడ కథానాయకుడు ఉపేంద్ర నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'యూ ఐ ద మూవీ'. ఉపేంద్ర దర్శకత్వం వహిస్తున్న పదకొండో సినిమా ఇది. ఆయన కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి కేపీ శ్రీకాంత్ నిర్మాత. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. ఉపేంద్ర పుట్టినరోజు సందర్భంగా ఓ పోస్టర్ విడుదల చేశారు. గుర్రం పై యోధుడి గెటప్‌లో ఉన్న ఆయన లుక్ అదిరింది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ సినిమాను అక్టోబర్‌లో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు చెప్పారు. రీష్మా నాయక్, నిధి సుబ్బయ్య, మురళీశర్మ, రవిశంకర్ ఇతర ముఖ్య తారాగణం.

ప్రశంసలు ఆనందాన్నిస్తున్నాయి



దిలీప్‌ప్రకాశ్, రెజీనా కసాండ్ర లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'ఉత్సవం'. అర్జున్ సాయి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవలే విడుదలై సక్సెస్‌ఫుల్‌గా థియేటర్లలో రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హీరో దిలీప్ ప్రకాశ్ మాట్లాడుతూ "ఈ సినిమాకు సూపర్‌హిట్ టాక్‌తో పాటు మంచి కలెక్షన్లు కూడా వస్తున్నాయి. ఈ రెస్పాన్స్ చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది" అని అన్నారు. "నాటక రంగం నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాను ఇంతటి హిట్ చేసినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ఈ సినిమాని చూసిన వారంతా ప్రశంసిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అని దర్శకుడు అర్జున్ సాయి అన్నారు.

జర్నీ... మరోసారి



శర్వానంద్, అనన్య, జై, అంజలి ప్రధాన పాత్రలు పోషించిన అనువాద చిత్రం 'జర్నీ' 2011లో విడుదలై సంచలన విజయం సాధించింది. రెండు ప్రేమ కథలను సమాంతరంగా చూపించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకొంది. ఇప్పుడు టాలీవుడ్‌లో రీ రిలీజ్ చిత్రాల ట్రెండ్ ఉంది కనుక సుప్రియ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహా మూవీస్ ఈ మ్యూజికల్ లవ్‌స్టోరీని ప్రేక్షకుల ముందుకు తెస్తోంది. ఈ నెల 21న 'జర్నీ' సినిమాను రీ రిలీజ్ చేస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు.

ఊహించిన దాని కంటే పెద్ద హిట్

నితేశ్‌రాణా దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'మత్తువదలరా 2'. శ్రీ సింహకోడూరి, సత్య, ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకున్న సందర్భంగా దర్శకుడు నితేశ్‌రాణా మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమా విజయం ఇచ్చిన ఉత్సాహం ఒక వైపు.. చిరంజీవి, మహేశ్‌బాబు అందించిన ప్రశంసలు మరో వైపు.. ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయి.



ఈ సినిమా మా చిత్రబృందం ఊహించిన దాని కంటే పెద్ద విజయాన్ని సొంతం చేసుకోవడంతో టీమ్ అంతా హ్యాపీగా ఉంది. ఈ సినిమాకు శ్రీ సింహకోడూరి, సత్య, ఫరియా అబ్దుల్లా హ్యాజ్ అస్సెట్‌గా నిలిచారు. కాలభైరవ ఇచ్చిన సంగీతాన్ని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాలోని పాత్రల్ని జనరంజకంగా మలిచేందుకు ఎన్నో రిఫరెన్స్‌లు తీసుకున్నాను. ఇంకో సినిమా చేయడానికి సన్నాహాలు చేసున్నాను. ఆ తర్వాతే 'మత్తు వదలరా 3' ఉంటుంది.

మంచి విజయం సాధించాలి



'పిల్ల పిలగాడు' ఫేమ్ సాయి తేజ, పావని కరణం హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'పైలం పిలగా'. ఆనంద్ గుర్రం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను రామకృష్ణ బొద్దుల, ఎస్.కే. శ్రీనివాస్ నిర్మించారు. ఈ నెల 20న సినిమా విడుదలవుతోంది. తాజాగా, ఈ సినిమా టీజర్, ట్రైలర్‌ను చూసి హీరో బాలకృష్ణ ప్రశంసించారు. 'ఈ సినిమా కంటెంట్ బాగుంది. సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

అద్భుతమైన విజువల్స్‌తో...



నటుడు రవిశంకర్ దర్శకుడిగా పరిచయమౌతున్న చిత్రం 'సుబ్రమణ్య'. ఆయన తనయుడు అద్వయ్ హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. అత్యున్నత సాంకేతిక విలువలతో పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ సినిమాను తిరుమల్‌రెడ్డి, అనిల్ కడియం నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్ ఇటీవలే విడుదలైంది. అద్భుతమైన విజువల్స్‌తో నిండిన ఈ సినిమా గ్లింప్స్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

రెట్టింపు వినోదం

యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మించిన 'మ్యాడ్' చిత్రం లాస్టియర్ విడుదలై హిట్ అయింది. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించారు.



ఈ సినిమాకు సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్' వస్తోంది. ఇందులోని తొలి పాటను ఈ శుక్రవారం విడుదల చేస్తున్నట్లు ప్రకటించి, సంప్రదాయ దుస్తుల్లో ఉన్న మ్యాడ్ గ్యాంగ్ పోస్టర్‌ను విడుదల చేసింది 'సితార' సంస్థ. ఈ సీక్వెల్‌ను మరింత వినోదాత్మకంగా మలిచే పనిలో దర్శకుడు కల్యాణ్ శంకర్ ఉన్నారు. రెట్టింపు వినోదంతో, రెట్టింపు విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంటామని నిర్మాతలు హారిక సూర్యదేవర, సాయి సౌజన్య చెప్పారు. 'మ్యాడ్' చిత్రానికి పనిచేసిన సాంకేతిక నిపుణులు ఈ చిత్రానికీ వర్క్ చేస్తున్నారు.

సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) 2024



ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకునే వారికి ప్రతి సంవత్సరం సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీటెట్) నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ప్రతి ఏడాది రెండుసార్లు జరుగుతుంది. పరీక్షను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్‌ఈ) నిర్వహిస్తుంది. తాజాగా డిసెంబరు 2024 ఏడాదికి సంబంధించి నోటిఫికేషన్ వెలువడింది. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అక్టోబరు 16 వరకు కొనసాగనుంది. డిసెంబరు 1న పరీక్షను ఓఎంఆర్ ఆధారితంగా నిర్వహించనున్నారు.

పరీక్ష విధానం: పరీక్ష మొత్తం రెండు పేపర్లు ఉంటుంది. మొదటి పేపరు ఒకటి నుంచి అయిదు తరగతులకు బోధించాలనుకునే వారికి, రెండో పేపరు ఆరు నుంచి తొమ్మిదో తరగతులకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్ స్కోర్ జీవితకాలం వ్యాలిడిటీ కలిగి ఉంటుంది. పరీక్షను 20 భాషల్లో నిర్వహిస్తారు. దీని స్కోరు కేంద్రప్రభుత్వం పరిధిలోని పాఠశాలల ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు.

అర్హతలు: పన్నెండో తరగతి, డిగ్రీ, డీఈఎల్ఈడీ/ డీఈడీ(ప్రత్యేక విద్య), బీఈడీ, బీఈడీ(ప్రత్యేక విద్య), బీఈఎల్ఈడీ/ బీఎస్సీఈడీ/ బీఏఈడీ/ బీఎస్సీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.

దరఖాస్తు ఫీజు: జనరల్/ ఓబీసీ కేటగిరీలకు రూ.1000 (పేపర్-1 లేదా 2 మాత్రమే), రూ.1200(పేపర్ 1, 2 రెండూ). ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.500 (పేపర్ 1 లేదా 2 మాత్రమే), రూ.600 (పేపర్ 1, 2 రెండూ).

- **దరఖాస్తుకు చివరితేదీ:** అక్టోబరు 16
- **ఫీజు చెల్లింపునకు చివరి తేదీ:** అక్టోబరు 16
- **దరఖాస్తు సవరణ తేదీలు:** అక్టోబరు 21 నుంచి 25 వరకు
- **ఓఎంఆర్ ఆధారిత పరీక్ష:** డిసెంబరు 1
- **ఫలితాల వెల్లడి:** 2025 జనవరి
- **వెబ్‌సైట్:** https//ctet.nic.in/

దిక్సూచి

అడ్మిషన్స్

ఎన్‌ఎల్‌యూలో డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు

న్యూఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ(ఎన్ఎల్‌యూ) ఢిల్లీ 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు 'ఆల్ ఇండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ 2025(ఏఐఎల్ఈటీ' నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు నవంబరు 11లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

కోర్సు, సీట్లు: యూజీలో అయిదేళ్ల బీఏ ఎల్ఎల్‌బీ(ఆనర్స్) ప్రోగ్రామ్‌లో 120 సీట్లు, బీకాం ఎల్ఎల్‌బీ(ఆనర్స్) నాన్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్‌లో 60 సీట్లు ఉన్నాయి. అభ్యర్థులు సీనియర్ సెకండరీ స్కూల్ ఎగ్జామినేషన్(10+2) ఉత్తీర్ణులై ఉండాలి.

- పీజీ ప్రోగ్రామ్‌లో ఏడాది నాన్ రెసిడెన్షియల్ ఎల్ఎల్ఎం ప్రోగ్రామ్‌లో 80 సీట్లు, ఎల్ఎల్ఎం(ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా అండ్ మేనేజ్‌మెంట్) ప్రోగ్రామ్‌లో 25 సీట్లు ఉన్నాయి. అభ్యర్థులు ఎల్ఎల్‌బీ లేదా తత్సమానమైన లా డిగ్రీలో ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంఏ(ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ లా అండ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లో 25 సీట్లు ఉన్నాయి. సంబంధిత విభాగంలో అభ్యర్థులు బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- పీహెచ్‌డీ(లా, సోషల్ సైన్సెస్) ప్రోగ్రామ్‌కు 31 సీట్లు కేటాయించారు. అభ్యర్థులు ఎల్ఎల్ఎం/ మాస్టర్స్ డిగ్రీ లేదా తత్సమానమైన డిగ్రీలో ఉత్తీర్ణత సాధించాలి.

ఎంపిక: ఆల్ ఇండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ 2025 తదితరాల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుంది.

దరఖాస్తు రుసుము: రూ.3500(ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.1,500)

- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేదీ:** నవంబరు 18
- **అడ్మిట్ కార్డుల జారీ:** నవంబరు 28
- **ప్రవేశపరీక్ష తేదీ:** డిసెంబరు 8
- **వెబ్‌సైట్:** https://nludelhi.ac.in/

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

● మున్సిపల్ కమిషనర్ శేషన్న

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు18: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని మని పట్టణ పురపాలక సంఘ కమిషనర్ బండి శేషన్న పిలుపునిచ్చారు. స్థానిక కొత్తపేటలోని 7వ వార్డులో బుధవారం రెండో రోజు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ శేషన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమాలను పట్టణంలో నిర్వహిస్తున్నామన్నారు. వార్డు ప్రజలు తమ వార్డును, తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రతిఒక్కరి సహకారంతో స్వచ్ఛ తెనాలి, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను సాధిద్దామని అన్నారు. అనంతరం ఐతానగర్‌లోని 1వ వార్డు, మారీసుపేటలోని 21వ వార్డులో జరుగుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి శానిటేషన్ అధికారులకు, సిబ్బంది పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, సాయి, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తరలించాలని వినతి

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 18: మున్సిపల్ డంపింగ్ యార్డును బుర్రిపాలెం రోడ్డు నుంచి తరలించాలని తెనాలి మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిసర వ్యవసాయ భూముల రైతులు, బీసీ కాలనీ వాసులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నను టీవీ సుబ్బారావు ఆధ్వర్యంలో తెనాలి మున్సిపల్ డంపింగ్ యార్డ్ పరిసర వ్యవసాయ భూముల రైతులు, బీసీ కాలనీ వాసులు, పరిసర అపార్ట్‌మెంటు వాసులు కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత 15 సంవత్సరంగా పట్టణంలోని చెత్తను, వ్యర్థాలను డంపింగ్ యార్డులో డంప్ చేస్తున్నారని అన్నారు. డంప్ చేసిన చెత్తను తరలించకపోవడం వలన చెత్త పరిమితికి మించి కొండ మాదిరిగా పేరుకుపోయిందన్నారు. కాలనీ వాసులు దుర్గంధంతో అల్లాడిపోతున్నారని, పరిసర ప్రజలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ భూములు వ్యసాయానికి పనికి రాకుండా పోయాయని వాపోయారు. డంపింగ్ యర్డులోని చెత్తను తగులబెట్టినప్పుడు వచ్చే పొగవలన చాలామంది కాలనీ వాసులు, అపార్ట్‌మెంటులో నివసించే ప్రజలు ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి డంపింగ్ యార్డును మరొకచోటకు తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు, వెంకటేశ్వర్లు, అంకాప్రసాద్, ఆరాధ్యుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.





హోమం నిర్వహిస్తున్న అర్చకులు, పండ్లు, డ్రైఫ్రూట్స్‌తో తీర్చిదిద్దిన బాలరాముని ఆకారం

పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో సుదర్శన హోమం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18: షరాఫ్ బజారులోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న వార్షిక పవిత్రోత్సవాలలో భాగంగా తిరుప్పావై సేవ, విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఆగమ పండితులు నాగమారుతి, గోవర్ధన, హోమం నిర్వహించారు. సుదర్శన చక్రం ఆకృతిలో తీర్చిదిద్దిన హోమగుండాన్ని ఏర్పాటుచేసి 108 కిలోల పులిహోర రాశిపోశారు. రకరకాల పండ్లతో డ్రైఫ్రూట్స్ బాలరాముని ఆకారం తీర్చిదిద్ది అర్చనాది కైంకర్యాలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, ఎస్‌బీ శివ, నిఖిల్ శాండిల్య, బాలకృష్ణ, సంకీర్తన బృందం సభ్యులు పాల్గొన్నారు.

హెచ్‌పీ గ్యాస్ డీలర్ సుబ్బారావు మృతి

బాపట్ల, సెప్టెంబరు 18: వ్యాపారవేత్త, బాపట్ల, పొన్నూరు హెచ్‌పీ గ్యాస్‌డీలర్, తిరుమల గ్యాస్ ఏజెన్సీ అధినేత గాదంశెట్టి సుబ్బారావు (78) బుధవారం మృతి చెందారు. గ్యాస్ సుబ్బారావుగా సుపరిచితులైన ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బాపట్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి పలువురు సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పర్వతవర్ధిని అమ్మవారికి గాజుల అలంకారం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18: భద్రపద పౌర్ణమి పురస్కరించుకుని పర్వతవర్ధిని అమ్మవారికి బుధవారం గాజుల అలంకారం చేశారు. గంగానమ్మపేటలోని పాత శివాలయంలో అమ్మవారికి జరిగిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రామేశ్వరస్వామికి రత్నగర్భ గణపతికి పూజలు జరిపారు. ఈవో, అర్చకులు పర్యవేక్షించారు.



గాజుల అలంకారంలో అమ్మవారు

చిత్తుకాగితాలు ఏరుకునే వారికి నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవకుమార్ తదితరులు

తెనాలిరూరల్, సెప్టెంబరు 18: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ఎడ్ల లింగయ్య కాలనీ, నందులపేట, కఠెవరం, కొలకలూరు ఏరియాల్లో నివసిస్తున్న పలువురు చిత్తుకాగితాలు ఏరుకునే (వేస్ట్ పిక్కర్లు) ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అల్లాడి దేవకుమార్ నిత్యావసరాలను అందించారు. అడ్వకేట్ బసవయ్య, స్టేట్ బడ్జెట్ వాచ్ మెంబర్ రమణమూర్తి, సిటీ కో ఆర్డినేటర్ రమేష్, రవితేజ, రాజశేఖర్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



కేతేశ్వర స్వామిని పూజిస్తున్న మేదరులు

ఘనంగా వెదురు దినోత్సవం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18: స్థానిక గెయిటీ టాకీసు వద్ద నివసిస్తున్న మేదరులు బుధవారం ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కుల గురువు కేతేశ్వరస్వామిని పూజించారు. సంఘ అధ్యక్షుడు నాగమోహన్ మాట్లాడుతూ, తమ కులవృత్తికి అవసరమైన రుణాలను ప్రభుత్వం అందించి ఆదుకోవాలన్నారు. విసిన కర్రలు, చాటలు, గంపలు అల్లుకుని జీవిస్తున్నామని, ఆధునిక జీవన విధానం కారణంగా వృత్తి అంతంత మాత్రంగా ఉందని ప్రభుత్వ పథకాలు ఇచ్చి చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాంబాబు, నాగేశ్వరరావు, పార్వతి, కృష్ణ పాల్గొన్నారు.

20న జాబ్‌మేళా

చేబ్రోలు, సెప్టెంబరు 18: చేబ్రోలు స్కిల్ హబ్ సెంటరు ఆధ్వర్యంలో ఈ నెల 20న జాబ్ మేళా నిర్వహిస్తునట్లు నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చేబ్రోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే ఈ జాబ్ మేళాకు పది, ఇంటర్, డిప్లమో, ఐటీఐ, డిగ్రీ ఆపై విద్యార్హత కలిగిన అభ్యర్థులు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాల కోసం 9666545975 నంబరును సంప్రదించాలని కోరారు.

ప్రధాన రహదారిలో వ్యర్థాల దుర్గంధం

ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు



స్వరాజ్ టాకీసు పక్కరోడ్డులో రోడ్డును ఆక్రమించిన వ్యర్థాలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 18: పట్టణంలోని కీలక ప్రాంతమైన ప్రధాన రహదారిలో వ్యర్థాల దుర్గంధం వెదజల్లుతోంది. స్వరాజ్ టాకీసు పక్క రోడ్డులో పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన వ్యర్థాలను అక్కడ డంప్ చేస్తున్నారు. కాంపాక్ట్ లారీ వచ్చాక అక్కడి నుంచి తిరిగి కంపోస్టు యార్డుకు తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ ఉదయం 9 గంటల లోపు పూర్తి కాకపోవడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఆ సమయంలో పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యర్థాలన్ని అక్కడే డంప్ చేయడంతో దుర్గంధం భరించలేకపోతున్నారు. వ్యర్థాల డంపింగ్ పాయింట్‌గా ఉండటంతో వ్యర్థాలు తీసుకు వెళ్లిన తరువాత కూడా గుట్టల కొద్ది వ్యర్థాలను తెచ్చి వేస్తున్నారు. దీంతో దుర్గంధం, పందుల బెడద కారణంగా స్థానికులతో పాటు ఆ మార్గంలో వచ్చిపోయే వారికి తీవ్ర అసౌకర్యంగా ఉంటోంది. మున్సిపల్ అధికారులు డంపింగ్ పాయింట్ అక్కడి నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

సమాజంలో గురువులదే కీలక బాధ్యత

ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు



పురస్కారాలు పొందిన ఉపాధ్యాయులతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు

చేబ్రోలు, సెప్టెంబరు 18: సమాజంలో విద్య నేర్పే గురువులదే కీలక బాధ్యత అని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. చేబ్రోలు యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలామ్ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ లక్ష్మణరావు 16 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందచేసారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద, మధ్య తరగతి విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది, స్థితిగతులను మెరుపరిచేందుకు ఉపాధ్యాయుడు పాటుపడాలని సూచించారు. ప్రభుత్వ విద్యారంగ పటిష్టతకు ఆటంకంగా మారిన జీవో 117ను రద్దు చేయాలని, ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస హక్కులు, సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమ నిర్వాహకులు లగడపాటి సీతారామయ్య ట్రస్టు వేణుగోపాల్ మాట్లాడుతూ తన తండ్రి పేరుతో ఉపాధ్యాయులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జీ.వెంకటేశ్వరరావు, దీప్తి పబ్లికేషన్స్ అధినేత ఏ ఆంజనేయులు, యూటీఎఫ్ నేతలు వై.రమేష్ బాబు, డీ.నాగేశ్వరరావు, కే.శ్రీనివాసరావు, షేక్ పర్వీన్, ఎం.శ్రీనివాసరావు, ఎస్.విజయలక్ష్మి, విజయరాజు, శ్రీనివాసమూర్తి, కృష్ణారెడ్డి, ఎల్వీ రమణారావు, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలో అట్టహాసంగా వనమహోత్సవం

పెదకాకాని, సెప్టెంబరు 18: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వర్సిటీలో వనమహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొక్కలు నాటి వనమహోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్నషీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సీహెచ్. స్వరూపరాణి, ఆచార్య కే.వీరయ్య, ఆచార్య పి.సిద్ధయ్య మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వీసీ గంగాధర్ రావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో 500వరకు మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ చేపట్టాలన్నారు. వనమహోత్సవంలో వర్సిటీ బ్యూటిఫికేషన్ ఇన్చార్జి డాక్టర్ పి.సత్యనారాయణ రాజు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



వర్సిటీలో మొక్కలు నాటుతున్న ఇన్చార్జి వీసీ ఆచార్య గంగాధరరావు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం వర్సిటీ ప్రాంగణంలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛత హీ సేవా 2024 లో భాగంగా ఎన్ఎస్ఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని వీసీ ఆచార్య కే.గంగాధర రావు ప్రారంభించారు. ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సిహెచ్. రవికుమార్, యుగంధర్ రెడ్డి, డాక్టర్ సీహెచ్ డి.ఉమాశంకర్, సీహెచ్.పుణ్యశేఖర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 300 మొక్కలను నాటారు.

వరద బాధితులకు సాయం హర్షణీయం

● ప్రొఫెసర్ జోసఫ్ మోసిగంటి

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 18: వరద బాధితులకు భారీసాయాన్ని ప్రకటించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనా దక్షతను నిరూపించుకున్నారని ఆంధ్రప్రదేశ్ జీసెస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ జోసఫ్ మోసిగంటి బుధవారం అన్నారు. వనరులు సమకూర్చి ప్రజలకు పంచటంలో చంద్రబాబును మించినవారు మరొకరు లేరన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులకు తోడుగా అనేకమంది కోట్లాది రూపాయల విరాళం అందచేయటానికి కారణం చంద్రబాబు సమర్థవంతమైన పాలనే కారణమని అన్నారు. ఇదే పరిస్థితిలో జగన్ ఉంటే ప్రజల నుంచి ఇంత మొత్తంలో విరాళాలు వచ్చి ఉండేవి కావని ఆయన అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు క్యాడర్ సిద్ధం కావాలి: అన్నాబత్తుని

తెనాలి రూరల్, సెప్టెంబరు 18: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేలా పార్టీ కేడర్ కృషి చేయాలని అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సిద్ధం కావాలని కోరుతూ ఓట్లు చేర్పులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైసీపీ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, పూనూరు గౌతమ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఈ నెల 30 నుండి నవంబరు 6 వరకూ గ్రాడ్యుయేట్ ఎన్నికలకు ఓట్ల నమోదు చేసుకునేలా అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివారరావు, దుబాయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ శారద సేవలు అభినందనీయం: శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు



కాలనీలో పేదలకు నూతన వస్త్రాలు అందిస్తున్న రామచంద్రరావు, డాక్టర్ శారద

తెనాలి రూరల్, సెప్టెంబరు 18: పేదలకు డాక్టర్ శారద అందిస్తున్న సేవలు అభినందనీయమని మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు అన్నారు. బుధవారం మండలంలోని బుర్రిపాలెం ఎస్టీ కాలనీలోని పేదలకు డాక్టర్ శారద డీ3 సర్వీస్ సొసైటీ సహకారంతో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆకురాతి రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని వస్త్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ వైద్యురాలిగా డాక్టర్ శారద అనేక మందికి ఉచిత వైద్యం అందించి వైద్యవృత్తికే వన్నెతెచ్చారని కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తెనాలి నుంచి బదిలీపై వెళుతున్న రామచంద్రరావును డాక్టర్ శారద సత్కరించారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎంపీడీవో



వల్లభాపురంలో వీధులు శుభ్రం చేస్తున్న అధికారులు, నాయకులు

కొల్లిపర, సెప్టెంబరు 18: స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వల్లభాపురంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్మికులు వీధులను శుభ్రం చేశారు. మురుగునీటిని తొలగించి దోమల మందును పిచికారీ చేశారు. విజయలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత వైపు నడిపించేందుకు గ్రామ ప్రజలు సహకరించాలన్నారు. దుగ్గిరాల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. అదే విధంగా మండలంలోని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛత హీ కార్యక్రమాన్ని నిర్వహించి పారిశుధ్య పనులు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో పరిపాలనాధికారి చంద్రమోహన్, ఈవోపీఆర్‌డీ పూర్ణశంకరరావు, మండల కో-ఆర్డినేటర్ మర్రెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెదకాకాని శివాలయంలో...

పెదకాకాని, సెప్టెంబర్ 15: పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వచ్ఛత హీ సేవ నిర్వహించారు. బుధవారం ఆలయ ఈవో, డీసీ శ్రీరామ వరప్రసాదరావు మొక్కలు నాటారు.

ఆకుకూరలు, చిరుధాన్యాలలో సంపూర్ణ పోషకాలు

● ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శ్యామల

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 18: ఆకు కూరలు, చిరుదాన్యాలను ప్రతి రోజూ ఆహారంలో తీసుకోవడం ద్వారా శరీరానికి సంపూర్ణ పోషకాలు లభిస్తాయని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శ్యామల తెలిపారు. పట్టణంలోని నిడుబ్రోలు 14వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ రక్తహీనత నివారణకు ఆకు కూరలు, చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. వాటి నుంచి లభించే పోషకాల వలన కలిగే ఉపయోగాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నారై కళాశాలలో కంప్యూటర్ లాబ్ ప్రారంభం

తెనాలి, మారీసుపేట సెప్టెంబరు 18: స్థానిక శివాజీచౌక్‌లోని ఎన్నారై డిగ్రీ కళాశాలలో బుధవారం కంప్యూటర్ విభాగంలో ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్ (ఏఐ) కంప్యూటర్ లాబ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్నారై ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో ఉమామహేశ్వరావు పాల్గొని లాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువతకి ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్ (ఏఐ) విద్య ఎంతో ఉపయుక్తకరంగా ఉంటుందని, ప్రప్రథంగా తమ కళాశాలలో ప్రాంభించామని తెలిపారు. ఈ విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం లాజర్ బాబు, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ కె క్రిష్ణారెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



కంప్యూటర్ లాబ్‌ను ప్రారంభిస్తున్న ఎన్నారై ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో ఉమామహేశ్వరావు, క్రిష్ణారెడ్డి తదితరులు



మృతుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 18: మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు దేవరపల్లి వసంతం ఇటీవల మృతిచెందారు. బుధవారం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ తాడిపర్రులోని వసంతం గృహానికి వెళ్లి వసంతం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు యలవర్తి శేషుకుమార్, యంపరాల గోపి, ఆరెమండ విజయ్‌కుమార్, పోతన నవీన్ తేజ, వెంకట భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



పాల రైతు కుటుంబానికి పరిహారం అందచేస్తున్న సంగం అధికారులు

పాడి రైతు కుటుంబానికి ఆర్థికసాయం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 18: ఇటీవల మృతి చెందిన పాడి రైతు కుటుంబానికి సంగం డెయిరీ ఆసరాగా నిలిచింది. తొట్టెంపూడి పాల సొసైటీ పరిధిలో పాల ఉత్పత్తిదారులు తమనం దేవదాసు ఇటీవల మృతిచెందాడు. స్థానిక పాల కేంద్రంలో బుధవారం దేవదాసు భార్య పద్మకు డీవీసీ మిల్క్ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ స్కీమ్ కింద రూ.50వేల చెక్కుని అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ కో-ఆర్డినేటర్ సందీప్ కృష్ణ, సూపర్‌వైజర్ బ్రహ్మారెడ్డి, వేతన కార్యదర్శి కృష్ణంరాజు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పొన్నూరుకు సహకరించాలి: కమిషనర్



పట్టణంలోని నిడుబ్రోలులో స్వచ్ఛతా హి సేవా ర్యాలీలో పాల్గొన్న అధికారులు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 18: పొన్నూరు పట్టణాన్ని చెత్తరహితంగా తీర్చిదిద్ది స్వచ్ఛ పొన్నూరుగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు కోరారు. పట్టణంలోని నిడ్రుబోలు వార్డులో బుధవారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య నిర్వహణలో వస్తున్న సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆయా సమస్యలకు పరిష్కారం చూపారు. పారిశుధ్య కార్మికులతో వీధులు శుభ్రం చేయటం, చెత్త తరలింపు, కాల్వల పూడికతీత పనులను చేపట్టారు. అలాగే పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద మురుగు కాల్వ పూడికతీత పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.